Registered No. 1118

విడిపత్రిక అణా

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 29 ★ మదరాసు 25-5-42 సోమవారము MADRAS, MONDAY MAY 25, 1942 ★ No. 55

315602

నోటీసు

ఆయుర్వేదాశ్రమము

79, గోపతి నారాయణస్వామిరోడ్డు,
త్యాగరాయనగరం, మద్రాసు.

ఇందుమూలముగా ప్రజలకును, మా యావన్మంది డీలర్లకును తెలియజేయునదేమనగా, ఇదివరలో కొంతకాలం మా ట్రావెలింగు సేల్సుమన్‌గా పనిచేసిన కె. యస్. గుప్తగారిని ది 1942 మే 4-వ తేదీ లగాయతు మా పనిలోనుంచి తొలగించితిమి, కావున వారు మా తరఫున యేవిధమునను పనిజేయుటకు ఆధికారము లేదు. యికముందు యెవరైనను మా తరఫున అతనితో లావాదేవీలు జరుపుచో తమ స్వతబాధ్యతపై చేసుకొన్నట్లు భావించవలెను.

మద్రాసు, 20-5-42. } డి. దేశికాచార్లు, ప్రొప్రైటరు.

సిటీ ఆఫ్ కలకత్తా ప్రావిడెంటు అండ్ అన్యూటి సొసైటి లిమిటెడ్.

ఇండియాలో, క్రొత్తచట్టము క్రింద రెండవ ప్రావిడెంటు ఇన్సూరెన్సు కంపెనీ — చట్టములో నిర్ణయించిన మొత్తము కంటె యెక్కువ సెక్యూరిటి డిపాజిటు చేయబడినది. సర్ రాధాకృష్ణన్, డాక్టర్ శ్యాంప్రసాద్ గార్లచే మెప్పు బడినది. చీఫ్ అండ్ స్పెషల్ ఏజన్సీలకు దరఖాస్తులు కోరబడుచున్నవి. గ్యారంటీ లేకయే సరసమైన షరతులు యివ్వబడును. శాశ్వతముగా రెన్యూయల్ కమీషను. సమర్థులగువారికి మంచి జీతమివ్వబడును. 4, కిలూఘోష్ లేన్, కలకత్తా.

దీనిలో వాడుకొన్న క్షారమాత్రము లేదు.

501 స్పెషల్‌గాక సుప్రసిద్ధమైన 501 టాయిలెట్ సబ్బు కూడా గలదు. వెల కొంచెము తక్కువ. ఇంటిలోని అన్నిపనులకు వేర్వేర్ణ సబ్బు. స్నానాలు, బాయులు, బిళ్లలు, చిన్నవిన్న తువ్వలు ఇన్నిరకములలో అన్ని నొప్పు అంగళ్లలో దొరకును.

501 స్పెషల్ మాత్రము 3 పైజల అట్ట డబ్బాలలో అమ్మబడును.

టాటాకెమికల్స్ సేల్స్ డిపార్టుమెంటు :
ముద్రాసు అండు కలకత్తా.
టి టాటా ఆయిల్ మిల్లు కంపెనీ, లిమిటెడ్.
తాతాపురం & బొంబాయి.

F S 1948

డా॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యీక్రింది మందులు యీ క్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ: సమస్త సెగ సవాయివ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0

స్త్రీసుధ: స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు 60 మాత్రలు రు. 3-0-0

ఆనందసుధ: బలహీనత, సమస్త వ్యాధులకు ఔ॥ రు. 2-8-0

ప్రదరామృతము: స్త్రీల శ్వేత రక్త ప్రదరములకు 60 మా॥ రు. 4-0-0

ప్రమేహసుధ: సమస్త శుక్లనష్టములకు 60 మాత్రలు రు. 4-0-0

బాలసుధ: బాలుర జ్వరము, అజీర్ణము మొ॥ వానికి 50 మా॥ రు. 1-0-0

దివ్యామృతము: క్షీణనొప్పులు మొదలగు సమస్తవ్యాధులకు 60 మా॥ రు. 4-0-0

జ్వరసుధ: సమస్త జ్వరములకు 100 మాత్రలు రు. 5-0-0

విషమజ్వరసుధ: చలిజ్వరము మొదలగు వానికి 60 మా॥ రు. 5-0-0

అజీర్ణసుధ: సమస్త అజీర్ణ వ్యాధులకు 100 మాత్రలు రు. 6-0-0

ఇంకను శాస్త్రీయమగు సమస్తాయుర్వేదౌషధములును, అత్యుపయోగకరము లగు వైద్యగ్రంథములును దొరకగలవు. కేట్లాగు ఉచితము.

స్త్రీ వశీకరమునకు



ఈ లేపనమువల్ల స్త్రీ ఘంటలో పూర్తి శక్తియున్న, దరమున పటుత్వమున్న, కలిగింది యిండువల్ల యిరువర్గ మన్నులకును ఆనందమువల్ల స్త్రీ వశీకరము కలిగిందనే గా దీర్ఘకాలి కలిగిందును.

ఇల్లి 1-3 రు. 2-0-0, పోస్టుఖర్చు రు. 0-7-0.

రాజ్యవైద్య H. M. కమాలుద్దీన్,
కాకినాడనగరం, (చిత్తూరుజిల్లా)

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

25-5-42 సోమవారం

మొదలు

రణజిత్ మూవీటోనువారి
టాకీ ఫీల్డు

పరదేశి
PARADESI

మిస్టర్ ప్రేమనాథు, మోతీలాలు, బి. బిల్లిమోరియా, మిస్ స్నేహప్రభ, దుర్గేశ వగైరా.

మదనకామేశ్వరలేహ్యం

మేహము, విక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమాత్రమును వారించి మిక్కిలి వీర్యవృద్ధిని బలమును గాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/4 వి. పి. రు 0-7-0 క్యాటలాగు యుచితము.

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరు జిల్లా)

మీరేల పడుచు దనముగా సుండగూడదు!

మీరు మామూలుగా యున్న దానికన్న మంచి పడుచుదనములో వలె కాన్పింప గల్గుదురు. మీరు ప్రతిరాత్రి రెండు బైల్ బీన్సును సేవించవలెను దివ్యమైన మూత్రమును అనుసరించినచో ఆరోగ్యమయిన, అందమయిన, శరీరము చేకూరును. మరియు చురుకుదనమును, సుఖమును చేకూర్చును.

బైల్ బీన్సు క్రొత్త ఆరోగ్యమును బలమును చేకూర్చి లావును తగ్గించును. అందుచే మీరు యౌవనముగా నుండి, బలము గలిగి యుండవలెననిన నిద్రపోవుటకు ముందు బైల్ బీన్సు పుచ్చుకొనుట జ్ఞాపకముంచుకొనుడు.

రోజు 1,000,000 బైల్ బీన్సు అమ్మబడుచున్నవి. మందులవర్తకులందరుఅమ్ముదురు. ఖరీదు సీసా రు. 1/- శాంపిల్సుకు వ్రాయుడు. పోస్టేజికి అణాచీటి పంపుడు.

దాదా అండ్ కో., పి. టి. మదరాసు.

బైల్ బీన్సు పనిచేయు విధము:-బైల్ బీన్సు వనస్పతులచే తయారుచేయబడుటవలన వీటిని సుఖముగా ప్రతి రాత్రియు సేవించవచ్చును. అది శరీరతత్వమును సమపరచును. రక్తమును శుభ్రపర్చి ప్రతిదినము సుఖవిరేచనమగునట్లు చేయును. యీ విధముగా మీ ఆరోగ్యమును వృద్ధిపర్చి మిమ్ములను అందముగాను యౌవనముగాను నుంచును.

BILE BEANS

బైల్ బీన్సు మీ ఆరోగ్యమును, అందమును వృద్ధిచేయును.

నోటీసు

వాయల్పాడు తా॥ సంగసముద్రం గ్రామం మావిళ్లవాండ్లపల్లెలో యుండే సంగుమల్లయ్య భార్య రాచమ్మ ప్రకటన చేయుడం యేమనగా నా పెనిమిటి అన్నయగ వీరయ్య, యితని అల్లుడు యమ్. సుబ్బరాయుడు, పి. వెంకటస్వామి అనే గుండోడు వగైరాలు నన్ను మోసగించి కొన్ని కాగితములతో నా చేవ్రాలు తీసుకొన్నారు. నా భర్త కల్లిబండలో మరణావస్థలో యుండినప్పుడు అతనివద్దగూడ కొన్ని కాగితముల పైన, పైన తెల్పినవారు దురుద్దేశముతో బొటనవ్రేలుగుర్తులు తీసుకొన్నట్లు తెలిసినది. యిందువల్ల సకలజనులకు తెలియజేయడమేమనగా పైకాగితములలో యేలాటి దస్తావేజులు, ప్రోనోట్లు, అగ్రిమెంట్లు వగైరాలు తయారుచేసినప్పటికిన్ని అవి చెల్లనేరవని యిందుమూలముగా తెలియబరచినాను.

(సం.) సంగు రాచమ్మ భేవ్రాలు,
మావిళ్లవాండ్లపల్లి, 28-5-1942.

కుష్టు, బొల్లి వగైరా

తేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము.

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

ఆర్షరసాయనశాల ముత్యాల.

ఆయుర్వేదౌషధములకు నిలయం.

"పల్నాటి పౌరుషము"

(నాటిక) అశోకవనము; రామదాసు; కురంగి (కావ్య ఒక్కొక్కటి 10 అ. పుస్తకాలు! కావ్యకవిత్వమాధురముచే సామాన్యులనుగూడ మెప్పించువారు కవి. (కవి రామముల రామచంద్రరావు, బ్రాడీపేట, గుంటూరు.)

రూ. 70,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.



ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయనగ మా "అమెరికన్ న్యూగోల్డు" న కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడసినది, ఎన్నటికి మాయకుండనందు కెమికల్ బంగారము యిదొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయవీలగును. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్డల బడినది.

మా యీ "అమెరికన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒకజత ఫాన్సీగాజులు, ఒకజత చెవిపోగులు, 2 చేతిఉంగరములు ఒకజతనుండీలు గల ఒక శాంపిలు సెట్టును; యీ తగ్గింపు తీసివేయకమును పేర్వాసుకొనువారికి పంపుదుము.

ఉచితము:—బొమ్మల క్యాటలాగు పూర్తి వివరములతో ఉచితముగా పంపబడును.

INDO BRITISH COMMERCIAL CO.,
(A. Pt. M.) Pathankote 1 (2-94)

విచారమేల? ఈ పోటీలో పాల్గొని మా గ్యారంటీ ప్రైజులను గెల్వుడు.

మీలో ప్రతిఒక్కరూ రు. 2000/ ల మొత్తం గ్యారంటీ బహుమతిని పొందగల పోటీ ఇదిఒక్కటే.

నిబంధనలను జాగ్రత్తగా చదవండి.

(పోటీ నెం. 35.)



అన్ని సరియైన 12 ప్రైజులు పంచబడును. ఈ దిగువ ప్రైజులన్నియు ఆయా గెల్చువారులకు గ్యారంటీ చేయబడినవి. వసూలును బట్టి అవి యెన్నడునూ మారవు.

బొంబాయి ఇండియన్ బ్యాంకు లిమిటెడ్‌లో డిపాజిట్టు చేయబడిన మా సీల్డుసొల్యూషనుతో సరిగానుండు అన్ని సరియైన సొల్యూషను పంపు ప్రతివారికి అన్ని సరియైనబహుమతులు రు. 2000/-



రూ. 100/-ల బహుమతి యే రెండు వరుసలైన సరిగానున్న ప్రతివారికి
రూ. 20/-ల బహుమతి యే 1 వరుసయైన సరిగానున్న ప్రతివారికి
రూ. 5/-ల బహుమతి మొదటి రెండు అడ్డపుఅంకెలు సరిగానున్న ప్రతివారికి

ఈ చదరములో 8 మొదలు 18 వరకు గల అంకెలను వాడి వేసిన అంకె మళ్లీ వేయకుండ, ప్రతి కాలము వరుసయున్న, రెండు హైమూలలు కూడినమొత్తం 42 వచ్చునట్లు కూర్చవలెను.

ఆఖరు పోస్టింగు తేదీ 1942 జూన్ 8

ఎంట్రీలు 1942 సం॥ జూన్ 18 తేదీవరకు తీసుకొనబడును. తర్వాత వచ్చిన యేయెంట్రీగాని విచారింపబడదు.

ఫలితములు 1942 సం॥ జూన్ 25 వ తేదీన పోటీదార్లకు పంపబడును.

ప్రవేశరుసుము:—ఒక యెంట్రీకి 1 రూపాయి, 3-కి రూ 2/-లు. 8-కి రూ 5/-లు.

నిబంధనలు:— పైన చెప్పిన రేటుప్రకారం తెల్లకాగితంమీద ఎన్ని జవాబులైనను పంపవచ్చును. రుసుము, మనిఆర్డరు లేక ఇండియన్ పోస్టలు ఆర్డరుద్వారాగాని పంపి, యం. ఓ. రసీదును యెంట్రీలతో పంపవలెను. ఈపోటీలో అన్నీ సరియైన ప్రైజులు గెల్చువారి సంఖ్యనుబట్టి పంచిపెట్టు మొత్తము రు. 24000/- లకు హెచ్చుగాని తగ్గగాని యనును. మా సీల్డు సొల్యూషనులోని ప్రతి అరకు, సంఖ్యకు సరిగా నున్న సొల్యూషను మాత్రమే సరియైనదిగా పరిగణింపబడును. మీరు పంపిన యెంట్రీలకు వరుస నెంబరు వేసి అందులోపంపిన ఎంట్రీలమొత్తము సంఖ్యను తెలుపుడు. Write your name, address and entry figures clearly in English only. ఫలితములకు ఎంట్రీలతో చీటి అంటించిన మీ అడ్రెసు కవరును పంపవలయును. ఈ పోటీకి సంబంధించిన విషయము లన్నిటిలో మేనేజరు నిర్ధారణే కడపటిది. అదే న్యాయరీత్యా బద్ధమైనది. ఇది ప్రవేశమునకు ముఖ్యమైన షరతు. మీ జవాబులను, రుసుమును పంపు విలాసం.

Sealed Solution to Contest No. 33

1st Row	6	11	7	10
2nd Row	13	4	16	1
3rd Row	12	5	9	8
4th Row	3	14	2	15

The Manager,
The National Distributing Co.
Mherwan Building, (A.P.M.) Sir Pherozeshah Mehta Road, Fort, BOMBAY.

బొంబాయి కలెక్టరుగారినుండి యీ కాంటెస్టుకు లైసెన్సు పొందబడినది.

గవర్నమెంటు షెడ్యూల్డు క్లాసెస్సు హాస్టల్, బందరు.

బందరులో నున్న గవర్నమెంటు హాస్టలులో ప్రవేశమునకు దరఖాస్తులు 1942 జూను 10 వ తారీఖులోపల అచ్చు ఫారములమీద సదరు హాస్టల్ హోనరరీ సూపరింటెండెంటుగారికి పంపవలెను. దరఖాస్తు ఫారములు కావలసినవారు సదరు సూపరింటెండెంటుగారి ఆఫీసునకు వ్రాయవలెను.

వేమూరి రాంజీరావు,
హోనరరీ సూపరింటెండెంటు,
గవర్నమెంటు షెడ్యూల్డు క్లాసెస్సుహాస్టల్,
బందరు. 22-5-42

JOIN US!



Here is a chance for you to serve your country and secure a well paid job in the Royal Indian Navy.

Pay and working conditions are excellent. Free rations and uniform are provided.

There are vacancies for Seamen, Stokers, Signalmen, Telegraphists and Stewards.

Pay on entry :—

Signalmen and Telegraphists Rs. 60/- per month
Seamen and Stokers ... Rs. 30/- per month
Stewards ... Rs. 30/- per month

Candidates must be educated and should have a working knowledge of English.

For further particulars apply to the nearest Recruiting Office.

The ROYAL INDIAN NAVY

GA-106

గంటల పంచాంగం

చిత్రభాను సం॥ జ్యేష్ఠ శు॥ ఏకాదశి 1942 సం॥ మే 26 మంగళవారం

సూ॥ ఏ రా 7-12 హ సా 6-48 వర్జ్యం రా 2-27 మొ 4-0 కు.

శు॥ ద్వాదశి మే 27 బుధవారం

బు॥ ద్వా సా 5 38 శ్ర సా 5-55 వర్జ్యం రా 11-15 మొ 12-47 కు.

ఆంధ్రపత్రిక

1942 సం॥ మే 25-వ తేది

సోమవారము

దేశవిభజన - మహాత్ముడు

శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు, తా నిపుడు సాగించుచున్న పాకిస్థాన్ ప్రచారమునకు, ఇతరుల ఆ మోదము గూడ కలదని కనుపరచుకొనుటకు చాల అవస్థలు పడుచున్నారు. అందుకుగాను, వా రెట్టి కుతర్కములకును గూడ వెనుదీయుట లేదు. శ్రీఆచారిగారు మొదట, గాంధిమహాత్ముడు పాకిస్థాన్ విభజనసూత్రమును ఇదివరకే అంగీకరించినటుల కన్పరుచుటకు, మహాత్ముని వాక్యములను—వాని సందర్భమునుండి విడదీసి—ఉదాహరించుచుండిరి. తన ప్రచారమునకు మహాత్ముని ఆశీర్వాదము గల దని ప్రజలను భ్రమింపజేయుటకు గూడ, రాజగోపాలాచారిగారు వెనుదీయుట లేదు. మహాత్ముని వాక్యములవలెనే, రాజగోపాలాచారిగారు, కాంగ్రెసు తీర్మానములను గూడ కొన్నిటిని, తన కనుకూలముగ నుదాహరించుచున్నారు. చివరకు, తన ప్రసంగముల వినుటకు బహిరంగసభలకు వచ్చినంతమాత్రమున, ఆ ప్రజ లందరును గూడ తన వాదమును అంగీకరించినటులనే పరిగణింపబడవలె నని, ఆచార్యులుగా రిటీవల హాస్యాస్పదమగ సిద్ధాంతమును గావించిరి.

గాంధిమహాత్ముడీవారము హరిజన్ పత్రికయం దొక విలేఖరికి సమాధాన మొసగుచు, రాజగోపాలాచారిగారి మిథ్యాప్రచారమును బట్టబయ లొనర్చిరి. ఈ దేశము నందలి మహమ్మదీయులు విడిపోయి ప్రత్యేకరాజ్యముగ నేర్పడదలచుచో—దానికి ప్రతికూలురు బలము నుపయోగించి పోరాడిననే తప్ప—వారి నెవరును నిరోధింపజాల రని మహాత్ముడు గతమాసమున వ్రాసియుండెను. కాని ఆ సిద్ధాంతము ననుసరించి భారతదేశమును హిందూ రాజ్యములుగను మహమ్మదీయ రాజ్యములుగను విడదీయుట అకృత్య మనియు దానికి తానేమాత్రమును అంగీకరింప ననియు గూడ ఆ వ్యాసమునందే దెలిపెను. రాజగోపాలాచారిగారు, వీనిలో మొదటిభాగమును మాత్రమే సభలయందుదాహరించుచు, మహాత్ముని సిద్ధాంతములనే తాను కార్యరూపమునకు దెచ్చుటకు ప్రయత్నించుచుంటి నని ప్రజలను భ్రమింపజేయుచుండిరి. మహాత్ము డిపుడు గావించిన ప్రకటనవలన రాజగోపాలాచారిగారిప్రచారమును తా నేమాత్రము నామోదించుట లేదనియు, భారతదేశ విభజనమును పాపకార్యముగ తాను పరిగణించుచుంటి ననియు, స్పష్టపరచెను. రాజగోపాలాచారిగారికిమీద నైనను, ఇట్టి ప్రచారమును విరమించెదరా?

హిందూమహమ్మదీయ సఖ్యము యొక్క ఆవశ్యకత, రాజగోపాలాచారిగారి రిపుడు కొత్తగా కనిపెట్టినది గాదు. అట్టిసఖ్యములేనిది భారతదేశము సంపూర్ణ స్వాతంత్ర్యము నందగల్గుట అసాధ్యమని కాంగ్రెసును, గాంధిమహాత్ముడును గూడ దెలుపుచునే యుండిరి. దానికొరకు, వారొనర్చినప్రయత్నములు ప్రజలకు దెలియనివి గాదు. కాని బ్రిటిషు ప్రభుత్వ మీ దేశమున అధికారమును వదలుకొనుటకు సిద్ధపడనంతవరకీ హిందూ మహమ్మదీయసఖ్యము అసాధ్యమని మహాత్ముడు దెలుపుచున్న అభిప్రాయము నిరాధారమైన దనియు డుపుటకు వీలులేదు. జిన్నాగారికి, నిజముగ సఖ్యము కుదుర్చుకొను నుద్దేశము న్న యెడల, తాను గోరుహక్కులను స్పష్టముగ వివరించి యుండును. కాని అతనిచే, తన కోరికలను స్పష్టపరిపించుటకు జరిగిన ప్రయత్నము లన్నియు విఫలమైనవి. ఒక పక్షము వారు సఖ్యముకొరకు ఎట్టి ఆతురతను గనబరచకుండ నున్నపుడు, రెండవ పక్షమువా రెంత ప్రయత్నించినను ఫలిత ముండదు.

అంతియగాక, వ్రతము చెడినను ఫలము దక్కుచో కొంత అర్థముండును. భారతదేశవిభజనసూత్రమును ప్రజలంగీకరించుటవలన, దేశ స్వాతంత్ర్యము సిద్ధించు అవకాశమున్నచో ఏదో అనుకొనవచ్చును. కాని అట్టిఅవకాశ మెద్దియును లేదు. భారతీయులందరును ఏకమై అడిగినను, కేంద్రప్రభుత్వమున జాతీయ ప్రభుత్వమును నెలకొల్పుటకుగాని, సైనికశాఖను భారతీయులపర మొసర్చుటకుగాని బ్రిటిషుప్రభుత్వము అంగీకరింప దని క్రిప్సు రాయబారమువలన స్పష్టముగ వెల్లడియైనది. గాంధిమహాత్ముడు నుడివినటుల, "క్రిప్సు రాయబారములు—ప్రస్తుత యుద్ధకాలమున బ్రిటిషు ప్రభుత్వ మీ దేశమునం దెంతయధికారమును దేశీయులపర మొసర్చుటకు అంగీకరించు ననువిషయమును గురించి, క్రిప్సునకును భారత నాయకులకును గల్గిన విభేదములచే—విఫల మైనవి గాని, ముస్లింలీగునకును, కాంగ్రెసునకును సమాధానము కుదురలేదను కారణముచే గాదు." అట్టి స్థితిలో రాజగోపాలాచారిగారు, ముస్లింలీగు—కాంగ్రెసు విభేదములే—జాతీయ ప్రభుత్వ నిర్మాణమునకు ప్రతిబంధకము లయ్యె ననుటకంటె సత్యదూర మండదు. తమ సామ్రాజ్యమును ఇపుడు గాని, సంగ్రామానంతరము గాని వదలుకొను నుద్దేశము బ్రిటిషునాయకులకే మాత్రము లేదు. భారతమంత్రి యగు ఎమరీగారు, నిన్న సామ్రాజ్యదిన సందేశమున గూడ ఈ విషయమును ధ్రువపరచెను. నులయా, బర్మా, హాంకాంగులలో ఇటీవల సంభవించిన యుద్ధసంఘటనలనుండి, ఎమరీగారు ఏమాత్రమును గుణపాఠముల నేర్చుకొనుట లేదు. రాజగోపాలాచారిగారివంటి కుశాగ్రబుద్ధులు, ఈ విషయముల గుర్తింపకపోవుట శోచనీయము. మహాత్ముడు నుడివినటుల "జపాను భయముచే, రాజగోపాలాచారిగారు తమ విచక్షణా శక్తిని గోల్పోయి" నను, ప్రజలు మాత్రము,—ఏవిధమగు భయములకును తావొసగక—జాతీయ స్వాతంత్ర్య పథమునే అకుంఠితనిశ్చయముతో అనుసరింపవలసియున్నది.

వ్యాఖ్యలు-విమర్శలు

బుద్ధిపూర్వకంగా కాకపోయినప్పటికీ బ్రిటిషు రాజ్యాంగవేత్తలు ఒక్కొకప్పుడు అప్రయత్నంగా సత్యాన్ని అంగీకరించవలసివస్తూంటుంది. ఇండియా కార్యదర్శి ఎమెరీగారు సామ్రాజ్య దినోత్సవంనాడు రేడియోద్వారా వుపన్యసిస్తూ సామ్రాజ్యంలో విశ్వాసం వుండాలి అనిన్నీ, గత ఐరోపా సంగ్రామానంతరం ఈవిశ్వాసం లేకపోవటంవల్లనే నేడిట్టిమహాపదల నెదుర్కొంటున్నామనీ సెలవిచ్చారు.

* * *

సామ్రాజ్యంలో విశ్వాసం వుండాలి అన్నప్పుడు ఎమెరీమహాశయుని వుద్దేశం ఏమైవుంటుందో స్పష్టంకాలేదు. ఆ విశ్వాసమైనా బ్రిటిషువారొక్కరికి వుండి ప్రయోజనం లేదు. సామ్రాజ్యాంతర్గతమైన వివిధజాతులకూ అట్టివిశ్వాసం వుండాలి సామ్రాజ్యాంతర్గతమైన జాతులకు సమానత్వ మనేది లేక, ఒకరిపై ఒకరికి అవిశ్వాసం, అసమానం వున్నంతకాలం సామ్రాజ్యంలో విశ్వాసం ఎలా సమకూరుతుంది? సామ్రాజ్యంలో పరాధీన జాతులకు స్థానం వుండేంతవరకూ అట్టి విశ్వాసం వున్నుండుచడం అసంభవం.

* * *

హాంకాంగు, సింగపూరు, మలయా, బర్మాలు శత్రువశమౌటానికి కారణం ఆయా దేశాల ప్రజలలో ప్రభుభక్తి లేకపోవటం కాదు; బ్రిటిషు నౌకాదళం వానిని సంరక్షించగలదనే పొరబాటు అభిప్రాయమేనని ఎమెరీగారుఅంగీకరించారు. ఐతే ఈమాటలో ఎమెరీగారుసత్యాన్ని సగమే అంగీకరించారు. బ్రిటిషు నౌకాబలమే ఈ దేశాలనన్నిటినీ సంరక్షించగలదనే నమ్మకం బ్రిటిషువారికి వుండినమాటే మో వాస్తవం. కాని, ఈ దేశాల ప్రజలను యుద్ధానికి సంసిద్ధులనుగా చేయుటకు పోవటానికి అదొక్కటే కారణం కాదు. పరాధీనదేశప్రజలపైన బ్రిటిషువారికి గల అవిశ్వాసంకూడా ఒక ప్రధాన కారణమే. పరిపాలకుల అవిశ్వాసానికి వారి అసమర్థత కూడా చక్కగా తోడుపడింది.

* * *

మలయా, బర్మా మొదలైన దేశాలు కోల్పోయినతరవాతగాని తామా దేశప్రజలను యుద్ధానికి సంసిద్ధులనుగాచేయలేదని బ్రిటిషు ప్రభుత్వం గ్రహించలేదు. ఇండియా ఇనుకొత్తులువలేత చిక్కలేదుగదా భారతీయులను యుద్ధానికి సంసిద్ధులుగా చేయటానికి బ్రిటిషువారు చేసిన, చేస్తూవున్న ప్రయత్నం ఏమాత్రం? 'మా దేశపరిరక్షణను మేమే నిర్వహించుకొంటాము. మాకు జాతీయప్రభుత్వం మంజూరుచేయండి' అని భారతీయులు అడిగితే బ్రిటిషువారందుకుసమ్మతించారా? ప్రజలందరికీ ఆయుధాలు పట్టే హక్కునివ్వమంటే ప్రభుత్వంవారందుకు అంగీకరించారా? అనుభవంమీదనైనా బ్రిటిషువారు నేర్చుకోకపోతే ఎటుకర్వాత?

* * *

'భారత దేశంయొక్క భావి స్వాతంత్ర్యాన్నిగురించి మాసదుద్దేశాలను నిరూపించటానికే సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు భారతదేశానికి వెళ్లారు' అని ఎమెరీగారంటున్నారు. భారత భావిస్వాతంత్ర్యంవిషయమై బ్రిటిషువారు సదుద్దేశాలుకలవారైనట్లయితే అందుకు నిదర్శనం ప్రస్తుతం కనుపరచి వుండవచ్చునుగదా? యుద్ధానంతరం ఇండియాకు స్వాతంత్ర్యం ఇవ్వదుద్దేశించినవారు యుద్ధముగిసేవరకూ ఇండియాజబాబుదారీ భారతీయుల కందుకు వొప్పగించరాదు? క్రిప్సు రాయబారాలు విఫలమౌటానికి యుద్ధసమయంలో అధికారాలను భారతీయులపరం చేసేందుకు బ్రిటిషువారి అనమ్మతే కారణంగాని హిందూముస్లింభేదాలు కావని గాంధిమహాత్ముడుసైతం సూచిస్తున్నాడు. బ్రిటిషువారి సదుద్దేశా లెంతమాత్రమో ఇందులో వల్లడికావటం లేదా?

* * *

కాంగ్రెసు తీర్మానాలకు విరుద్ధంగా దేశంలో ప్రచారంచెయ్యడం కాంగ్రెసు పట్టుబాటుకు విరుద్ధం కాదని శ్రీ రాజగోపాలాచారిగారు రెండుసూడు చోట్ల ప్రకటించారు. 'కాంగ్రెసుయొక్క కార్యక్రమానికి గాని, నిర్ణయాలకుగాని ప్రతికూలంగా ప్రచారం చేసే ఏ కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘసభ్యునిపైన గానీ, ఎన్నుకొనబడిన కాంగ్రెసుసంఘం పైనగారి వర్కింగు కమిటీ, తగిన చర్య పుచ్చుకొనవచ్చును' అని స్పష్టంగా నిబంధనలలో వున్నది. పాకిస్థాన్ ప్రచారం చెయ్యటం అ. భా. కాంగ్రెసు సంఘంయొక్క తీర్మానానికి విరుద్ధమన్న విషయమై సందేహం లేదు. కాంగ్రెసునిర్ణయాలకు ప్రతికూలంగా ఆచరించనే అక్కరలేదు ప్రచారం సుపినా చర్యపుచ్చుకోదగిన విషయమే అని వర్కింగుకమిటీ సభ్యులు పట్టాభిగారు ప్రకటిస్తున్నారు.

* * *

మరొక వర్కింగుకమిటీ మెంబరు శ్రీ జైరాందాసు దౌలతురాంగారుకూడా రాజగోపాలాచారిగారి ప్రచారంవల్ల కలిగే అనర్థాలను పేర్కొంటూ శ్రీ ఆచారిగారు ప్రజల్లో ప్రచారం చేయటంకంటె అ. భా. కాంగ్రెసుసభ్యులు తమవైపు తిప్పుకోటానికి ప్రయత్నించి వుండవలసినదన్నారు. ప్రజా స్వామ్యంపేరిట సి. ఆర్. అంతటివాడు కాంగ్రెసుఆజ్ఞోల్లంఘనం చేయటం గురుదృష్టం కాక మరేమిటి? సి. ఆర్. ప్రధానామాత్యుడైనప్పుడు ఈ ప్రజాస్వామ్యమూ, ఈ వ్యక్తిస్వాతంత్ర్యమూ మొదలైన వన్నీ ఏ మౌతాయో?

భారత స్వాతంత్ర్యం - బ్రిటిషునిశ్చయం కుంటువడలేదు

అమెరీగారి ఓదార్పుమాటలు

బర్మా, మలయా, సింగపూరు పోవటానికి చేసిన పొరపాట్లు

లండను, మే 24:—

భారతమంత్రి అమెరీగారు నేడు ఆదివారం సామ్రాజ్య సంస్థాపన దిన సందర్భమున రేడియోద్వారా మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—

"భారత భవిష్యత్ స్వాతంత్ర్యం విషయంలో మేము సదుద్దేశంతో చిత్తశుద్ధితో నున్నామని ఋజువుచేయటానికి సర్ స్టాఫర్డ్ క్రిప్సు భారతదేశానికి పోయెను. కాని మేము యిస్తామన్న దానిని భారతీయులు తిరస్కరించిరి. అయినను బ్రిటిషు కామన్వెల్తులోని ప్రజలందరతోబాటు భారతదేశము గూడ స్వతంత్రముగ సమానముగ సభ్యత్వ గౌరవమును పొందవలెను.— అను మాటిశ్చయము మాత్రము ఏమాత్రమును కుంటువడలేదు."

సామ్రాజ్యవిశ్వాసము

అమెరీగారు యింకను యిట్లు చెప్పిరి:— బ్రిటిషు సామ్రాజ్యము యితరమానవనిర్మిత సంస్థ లన్నింటివలెనే లోపభూయిష్టముగ నుండవచ్చును. కాని ప్రపంచంలోకల్లా యీ సంస్థ ఒక్కటే స్వాతంత్ర్యాన్ని, న్యాయాన్ని రక్షిస్తున్న అపూర్వసంస్థ అని నానమ్మకము. ఇప్పు డేర్పడ్డ క్లిష్టసమయంలో పునర్నిర్మాణమువలె ఎన్నోకష్టములు చిక్కువున్నతరి సామ్రాజ్యవిశ్వాసమొక్కటే మనకు ధైర్యాన్ని బలము నీయగలదు. నేను మనము మహాప్రమాదావస్థలో నుండుటకు కారణము గతమహాసంగ్రామానంతరము గడచిన క్లిష్ట సంవత్సరములందు ఆ విశ్వాసముండవలసిన సమయమున లేకుండపోయెను.

బర్మా, మలయా, సింగపూరు నష్టానికి కారణం

హాంకాంగు, మలయా, సింగపూరువంటి చక్కని దేశముల గోల్పోవుట మిగుల విషాదకరము. వీటిని శత్రువు కొల్లగొట్టి బానిస దేశములుగ జేయగల్గినది అందలిప్రజలు రాజభక్తిని గోల్పోవుటచేతగాదు, పరిపాలకు సమర్థులై కార్యోత్సాహము లేక యూరకొనుటచేత అట్లు జరుగలేదు. మనముచేసిన ఆలోచనలన్నిటిని ఒక ఊహామీద చేసితిమి బ్రిటిషు నౌకాదళము ఆదేశముల రక్షించి శాంతిని గాపాడుననుకొంటిమి. ఆ ఊహ తప్పైనది. ఆదేశములను, మనము యుద్ధమునకై తయారుచేయలేదు. అందుకుతగ్గ భారమును వారిపై వేయలేదు. బర్మా విషయములోను అట్లే జరిగినది. బర్మా అధికారులు తమవిధిని నిర్వర్తించిరి. ప్రజలలో అధిక సంఖ్యాకులు రాజభక్తిని గల్గియుండిరి. కాని శత్రుదండయాత్ర రాగా నిస్సహాయులైరి."

మహాత్ముడు కొత్తఉద్యమం ప్రారంభించును

కాంగ్రెసువారు సిద్ధముగ నుండవలెనని మెహరాలిహెచ్చరిక

పూనా, మే 24:—

నిన్న సాయంకాలము పూనాలో కాంగ్రెసుహౌసులో బహిరంగసభ జరిగింది బొంబాయి కార్పొరేషను మేయరున్నూ కాంగ్రెసు సోషలిస్టుపార్టీ నాయకుడున్నూ అయిన యూసఫు మెహరాలీగారా సభలో యీలాగు చెప్పారు. "గాంధిమహాత్ముడు త్వరలోనే ఒక క్రొత్త ఉద్యమమును ప్రారంభిస్తాడు. దీనిని గురించి మహాత్ముని ప్రకటన వెలువడిన వెంటనే దీనిలో చేరుటకు కాంగ్రెసుపట్ల విశ్వాసంగల కాంగ్రెసు సభ్యులందరూ సిద్ధంగా వుండవలెను.

శ్రీ రాజగోపాలాచారిగారి ప్రచారము

ఐకమత్యమునకు భంగము కలుగజేయును

శ్రీ జయరామ్‌దాసు దౌలత్ రామ్‌గారి నిరసనము

లాహోరు, మే 24:—

శ్రీ రాజగోపాలాచారిగారి ప్రచారము విషయమై తన అభిప్రాయములు తెలుపుచు శ్రీ జయరామ్‌దాసు దౌలత్ రామ్‌గారిట్లు చెప్పిరి:—

"ఆచారిగారి క్రొత్తఎత్తువలన నసేకసమస్య లుత్పన్నమగును. అదిగాక ప్రస్తుత సమయమున మతవైషమ్యము తగ్గింపవలెనే గాని, హెచ్చింపరాదు. ఈ కారణములచేత దేశములో శ్రీ రాజగోపాలాచారిగారు బహిరంగముగా చేయుచున్న ప్రచారము కాంగ్రెస్ ఉద్యమమునకు భంగకరము. అ. భా. కాంగ్రెసుకమిటీసభ్యులను ఆచారిగారు తనవైపు త్రిప్పగాన బ్రయత్నించినచో యెక్కువ బాగుగా నుండెడిది.

ఐకమత్యమునకు భంగకరము

భారతీయు లందరు ఒక్క జాతివారు కావలెనను ఆశయమునందు నాకు నమ్మకము కలదు. ఆచారిగారి ప్రచారమువలన అతని ప్రస్తుతోద్దేశ్యములు నెరవేరక, పోవుటమాత్రమే గాక ఈ గమ్యస్థానము చేరుటకు ప్రతిబంధకములుగూడ నేర్పడును. జాతీయ ప్రభుత్వమును తిరుమంత్రమును బోధించి యిదివరకే శ్రీ రాజగోపాలాచారిగారు రెండుపార్లు కాంగ్రెసును పెడత్రోవలో పెట్టియుండిరి. (అ. ప్రె)

బర్మా, మలయా, సింగపూరు నష్టానికి కారణం

హాంకాంగు, మలయా, సింగపూరువంటి చక్కని దేశముల గోల్పోవుట మిగుల విషాదకరము. వీటిని శత్రువు కొల్లగొట్టి బానిస దేశములుగ జేయగల్గినది అందలిప్రజలు రాజభక్తిని గోల్పోవుటచేతగాదు, పరిపాలకు సమర్థులై కార్యోత్సాహము లేక యూరకొనుటచేత అట్లు జరుగలేదు. మనముచేసిన ఆలోచనలన్నిటిని ఒక ఊహామీద చేసితిమి బ్రిటిషు నౌకాదళము ఆదేశముల రక్షించి శాంతిని గాపాడుననుకొంటిమి. ఆ ఊహ తప్పైనది. ఆదేశములను, మనము యుద్ధమునకై తయారుచేయలేదు. అందుకుతగ్గ భారమును వారిపై వేయలేదు. బర్మా విషయములోను అట్లే జరిగినది. బర్మా అధికారులు తమవిధిని నిర్వర్తించిరి. ప్రజలలో అధిక సంఖ్యాకులు రాజభక్తిని గల్గియుండిరి. కాని శత్రుదండయాత్ర రాగా నిస్సహాయులైరి."

శత్రుస్థావరాలపై దాడులు

బ్రిటిషు విమానాలు 7500 దాడులు జరిపెను

న్యూఢిల్లీ మే 24:—

జర్మనీలోను, ఆక్రమిత ప్రదేశాలలోను, మధ్య ప్రాచ్యమందును యిప్పటివరకు బ్రిటిషు ఆర్. ఏ. యఫ్. విమానాలు 7500 మారులు దాడులు జరిపి 1224 లక్షల్లోపుమీద దెబ్బ తీసినవి. 1942 ఫిబ్రవరి మాసాంతంలోగా బ్రిటిషుబాంబరు విమానాలు 3000000 మైళ్ళ దూరము విహరించెను.

సి. ఆర్. ప్రచారం

యూసఫు మెహరాలీగారిఖండన

పూనా, మే 24:—

పూనాలో కాంగ్రెసుహౌసులో నిన్న సాయంకాలము జరిగిన బహిరంగసభలో పాకిస్థానునుగురించి యూసఫు మెహరాలీగారిలాగు చెప్పారు.

"పాకిస్థాను వివరాలను ముస్లింలీగువారు ప్రకటించినవెంటనే దేశీయు లందరూకూడా దానిని తిరస్కరిస్తారన్న సంగతి భారతముస్లింలీగు నాయకుల కందరికీబాగా తెలిసేవుంది. అందువల్లనే వారు యిప్పటివరకు పాకిస్థాను స్కీము వివరాలను ప్రకటించకుండా వున్నారు. పాకిస్థాను ముస్లిములకు కూడా చాలా హానికరమే. పరిహద్దు, సింధు, పంజాబు రాష్ట్రములను విడిదీసినయడల యిప్పుడు ఇండియా దౌరతనంవారి మూడురాష్ట్రాలకూ యిస్తూవున్న గ్రాంటులను యిటుపైని యీరాష్ట్రాల కియ్యడానికి వీలుండదు. అప్పుడు ఆదాయము చాలా తగ్గిపోతుంది. అందువల్ల యీ రాష్ట్రాలప్రభుత్వములకు అధికమైన ఆర్థిక దుస్థితి కలుగుతుంది.

స్వరాజ్యం ముఖ్యంగా బీదవారికోసమే. దేశంలో ప్రజల కందరికీకూడా అన్నవస్త్రాలు కేవిధమైన లోటూ కలగకూడదు. వారి బిడ్డలకు వుచితముగా చదువు చెప్పించవలెను. ప్రతికుటుంబమువారున్నూ సుఖంగా జీవించుటకు కానవలసినవాటి నన్నిటిని దొరతనంవారు సమకూర్చవలెను."

సింధులో హర్రుల దురాగతములు

జయరాందాసు దౌలతరాంగారి ప్రకటన

లాహోరు, మే 24:—

సింధు కాంగ్రెసు నాయకుడు జయరాందాసు దౌలతరాంగా రిప్పుడు లాహోరులో ఉన్నారు. సింధులో హర్రుల దురాగతముల నుగురించి, వీరు నేడుపత్రికావిలేఖరులతో యీలాగు చెప్పారు:—

"సింధులో పరిస్థితులెంతదారుణముగా వున్నదీ యితర రాష్ట్రాలవారికి సరిగా తెలియదు. అవి చాలా దారుణంగా వున్నాయి గనుకనే వాటిని జస్టిస్ సింధులో ప్రభుత్వాధికారులు తక్కిన రాష్ట్రాలవారికి తెలియనియ్యడములేదు. ఈ అల్లరుల నడవటంలో దొరతనంవారు రవలం బిస్తూవున్న పద్ధతి సరిగాలేదని యెవరైనా చెప్పినయెడల ఆ వార్తలను కూడా దొరతనంవారు వెల్లడికానియ్యడములేదు.

హర్రుల నాయకుడైన పీరుపగారోను యింటగును చేయవలెనని ఇండియా దొరతనంవారే మొదట సింధు దొరతనమువారికి వ్రాశారని తెలిసింది. హర్రుల నడచివేయుటకు సింధులో వున్న పోలీసు దళములు చాలవని, పంజాబునుంచిన్నీ సరిహద్దు రాష్ట్రాలనుంచిన్నీ పోలీసు దళములను పంపవలెనని సింధుదొరతనంవారు యీరెండురాష్ట్రాల అధికారులను కోరారు. ఈ రెండు రాష్ట్రాలనుంచీ పోలీసు దళములిప్పుడు సింధుకు వచ్చాయి.

ఈ హర్రుల తిరుగుబాటు ఆరు నెలల క్రితమే ప్రారంభమయింది. మూడునెలలక్రితమే యిది చాలా అధికమయింది. రాష్ట్రీయ పోలీసువారు దీనినడచివేయజాలరని అప్పుడే అధికారులు తెలుసుకోగలిగారు. గవర్నరున్నూ పోలీసుఉన్నతోద్యోగులున్నూ ఆలోచించి ఉత్తరువులనుచేస్తూవున్నారు. మంత్రులెవరూకూడా యిప్పటివరకూ హర్రులు నివసిస్తున్న ప్రాంతాలకు వెళ్లియుండలేదు.

పీరులీగారోనూ దొరతనంవారు అరెస్టుచేశారు. దానికిగల కారణములను తెలుపుతూ వారిప్పటివరకు వక్రప్రకటనలైనా చేయుండలేదు. పోలీసువారు పీరు కుటుంబమువారిని యింటిని సోదా చేశారు. గత ఆరు నెలలనుంచిన్నీ హర్రుల గుడిశలను తగులబెడుతూనేవున్నారు. అందువల్ల హర్రులకు దురాగ్రహం కలిగింది. వారు చాలా ఘోరకృత్యాలను చేస్తున్నారు. హర్రులు ముఖ్యంగా అధికారులమీదా తిరుగుబడుతూ వున్నారు. వారెల్లప్పుడు గొరిల్లా యుద్ధ పద్ధతులను అనుసరిస్తున్నారు.

హర్రులజనసంఖ్య మిక్కిలి హెచ్చుగా వున్న ప్రాంతములలో రివిన్యూ, ఇరిగేషను శాఖల వుద్యోగులపనులు సరిగా జరగడము లేదు. అల్లరులు జరిగిన గ్రామాలలో వున్న పోలీసు స్టేషనుల నన్నిటిని మూసేశారు దారిలో ప్రజలు రాకపోకలు చేయడానికి కూడా అభ్యంతరం కలుగుతుంది. ప్రయాణీకులకు హర్రులు ఉపద్రవములను కలిగిస్తున్నారు. తహసీల్ దారుకచేరీలున్న పట్టణాలలో పోలీసుదళాలన్నిటిని చేరుస్తున్నారు. హర్రులు లారీలకు బ్రేయినులకు కూడా నష్టమును కలిగిస్తున్నారు.

హర్రులు నివసిస్తూవున్న ప్రాంతాలలో నుంచి పారిపోకుండా యింకా అక్కడే వున్న ప్రజలు జమీందారులుకూడా ప్రాణభీతివల్ల హర్రులకు పూర్తిగా లొంగిపోయారు. హర్రులు యెంతధనమును కోరినాసరే జమీందారులు వారికిస్తున్నారు. సింధులో నవాబుషా, థరపార్కరు జిల్లాలలో నాలుగు తాలూకాలలో మాత్రమే హర్రులు నివసిస్తున్నారు. తక్కిన జిల్లాలలో కూడా అధికారులు చురుకుగా తగిన యేర్పాటులను చెయ్యడములేదు. దొరతనమువారు ముందుగానే యీలాటి ప్రమాదము కలుగుతుందని గుర్తించకపోవడంవల్ల యిప్పుడు వారికిన్నీ సింధుదేశంలోని ప్రజల కందరికిన్నీ కూడా యిటువంటి మహోపద్రవ స్థితి కలిగింది.

నలభైయేళ్ల క్రితము ఒకసారికూడా సింధులో హర్రుల తిరుగుబాటు జరిగింది. 4½ యేళ్లవరకు అధికారులు దాని నడచివేయ గలిగివుండలేదు. అప్పుడుకూడా సింధులో బ్రిటను దొరతనంవారి ప్రభుత్వపువారితో హర్రులు గోరిల్లాయుద్ధమునే జరిపారు. అవతల హర్రులను పూర్తిగా అడచివేయుటకు 1000 మంది సైనికులను నియమించారు. వీరు ఆరునెలలపాటుకు హర్రులతో పోరాడి చివరకు హర్రులను పూర్తిగా అడచివేశారు.

ఇప్పుడు తిరుగుబాటుచేస్తూవున్న హర్రుల సంఖ్య 400 మందికంటె హెచ్చుగాలేదు. వీనినడచివేయుటకు చేసు సింధుదొరతనం వారికి కొన్ని సూచనలను చేస్తాను.

సెబాస్టపూలు ముట్టడి

జర్మనులు ప్రారంభింపవచ్చును

కాకససుకు నేనలను పంపుటలోని కష్టములు

లండను, మే 24:—

న్యూస్ క్రానికలో పత్రికయొక్క విలేఖరి యిట్లు వ్రాసెను:—

"ఖార్కోవ్‌పురంగంలో రష్యనులవిజృంభణ మెక్కువగా నున్నంతమాత్రమున కెర్చ్ ద్వీపకల్పములో వారికి చేకూరిన అపజయమును నిర్లక్ష్య మెవరైనా చేయరాదు. కెర్చ్ ద్వీపకల్పము మరల ఇప్పట్లో రష్యనుల స్వాధీనమునకు వచ్చునని తోచదు.

సెబాస్టపూలును జర్మనులు ముట్టడింపవచ్చును

కెర్చ్‌యుద్ధము ముగిసినదనుక క్రిమియా పశ్చిమభాగమున నున్న సెబాస్టపూలు నౌకాశ్రయమును పట్టుకొనుటకు జర్మనులు ప్రయత్నించవచ్చును. సెబాస్టపూలు జర్మనులకు పట్టుపడినను నల్లసముద్రములోని రష్యను నౌకాదళము నాశనమగుట కాదు. అది గాక ఖార్కోవు యుద్ధఫలితము లేలి, క్రిమియాపై రష్యనులు మరలదండెత్తువరకు సెబాస్టపూలు లొంగకుండ నిలువబడునని అనుకొనుటకు వీలున్నది.

నల్లసముద్రముయొక్క తూర్పుతీరమున నున్న నావారసెక్, టువాప్సీ, సుక్సుమీ, బాటూము నౌకాశ్రయములను రష్యనులు వృద్ధిచేసికొని, కనుక నల్లసముద్రములోని రష్యను నౌకాదళమునకు ఈ స్థలములలో స్థావరమేర్పరచుకొనుటకు వీలున్నది. ఈ నౌకాదళమునకు ఆశ్రయము లేకుండచేసి నాశనముచేయుట సులభము కాదు.

కాకససులోనికి

నావలపై సైన్యము పంపుట కష్టము

సెబాస్టపూలు జర్మను వశమైనను కూడ నల్లసముద్ర పడమటితీరమునుండి తూర్పుతీరమునున్న కాకససుకు నల్లసముద్రముమీదుగా నావలపై సేనలను పంపుట జర్మనులకు కష్టమైనకార్యము. తప్పక రష్యను నౌకాదళము ప్రతిఘటించును.

జపాను మీద దాడి జరుపబడును

జనరలు డూలిటిల్‌గారి వాగ్దానం

న్యూయార్కు, మే 24:—

టోకియోయే గాక యింకా కొన్ని జపానీయుల లక్ష్యాలు బాంబుచేయబడునని వాగ్దానంచేస్తూ యిటీవల జపానుమీద దాడి జరిపిన నాయకుడు బ్రిగేడియరు జనరలు డూలిటిల్ గారు యీవారర్తాత్రి సైనికులకు జరిగిన బ్రాడ్‌కాస్టులో తెలిపిరి.

ఉద్యోగ నియామకాలు

మద్రాసు, మే 25:—

ఉత్తరఆర్కాటుజిల్లా పోలీసు సూపరింటెండెంటు ఎ. ఆర్. జాన్ యేస్‌గారు చెంగల్పట్టుజిల్లా పోలీసు సూపరింటెండెంటుగ, సి. ఆర్. వార్డు క్లోజ్‌గారిస్థానే నియమించబడిరి.

అసిస్టెంటు సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, అసిస్టెంటు ఎ. ఆర్. పి. కంట్రోలరు యూసఫ్ ఆలీ సయ్యద్‌గారు జాక్‌సన్‌గారిస్థానే ఉత్తర ఆర్కాటుజిల్లా పోలీసు సూపరింటెండెంటుగ నియమించబడిరి.

రా. బ. కె. పి. జనార్దనరావుగారు, అర్డినరీ జిల్లాపోలీసు సూపరింటెండెంటు నుంచి సెలెక్షను గ్రేడ్ అఫీషియేటింగ్ జిల్లా పోలీసు సూపరింటెండెంటుగ సి. ఆర్. ఛార్ల్స్‌గారిస్థానే నియమించబడిరి.

సి. ఆర్. ఛార్ల్స్‌గారు డెప్యూటీ ఇన్‌స్పెక్టరు- జనరల్‌గా ప్రమోటు చేయబడిరి.

కడపటి వార్తలు

ఆక్సిసు మిలిటరిస్టాపు ప్రతినిధుల సమావేశం

బెర్లిను, మే 25:—

జర్మనీ, ఇటలీ, జపాను మిలిటరిస్టాపు ప్రతినిధులు రోములో సమావేశమైనట్లు జర్మనురేడియో ప్రచురించెను. ఈ సమావేశానికి కొంటుకియానో అధ్యక్షత వహించిరి.

దక్షిణఇంగ్లాండుపై విమానములు

లండను, మే 25:—

సోమవారం విమానశాఖ మంత్రివర్గ ప్రకటనలో యిట్లుగలదు:— నిన్నరాత్రి దక్షిణ ఇంగ్లాండులో సముద్రతీరప్రాంత మండలములపై శత్రువిమానములు తిరిగి కొన్నిచోట్ల బాంబులను వేసెను. కొంతనష్టం కలిగెను. ఒకశత్రువిమానం నాశముచేయబడెను.

చికియాంగులో జపాను దండయాత్ర

కిన్వాపట్టణమును ముట్టడింప యత్నించుట

చైనాలోని యూనాను పరగణాలోను, హూపేపరగణాలోను పోరాటం

చైనాలోని తూర్పుకోస్తావద్ద నున్న చికియాంగ్ పరగణా ముఖ్యపట్టణమైన కిన్వాను జపానుసేనలు ముట్టడించుటకై యత్నించుచున్నవి. జపానుసేనలు కిన్వాకు 7 మైళ్లదూరములో ఉన్నవి.

చైనాలోని మధ్యభాగంలో నున్న హూపేపరగణాలో యాంగ్సీనదీతీర ప్రాంతములలో హాంకోనగరమునకు పశ్చిమంగా జపానుసేనలు పోరాడుచున్నవి. ఆ జపానుసేనలను చైనాసేనలు నిరోధించుచున్నవి.

బర్మా సరిహద్దులలో అనగా చైనాలోని దక్షిణమున నున్న యూనానుపరగణాలో జపానుసేనలు ముందుకు సాగుటకు వీలులేకుండా అమితమైన వర్షాలు ప్రారంభించినవి. యూనానులోని అనేక పట్టణములమీద జపానువిమానాలు దాడి చెడలినవి.

బర్మాలోని షాన్ పరగణాలలోని దక్షిణప్రాంతములకు జపానుసేనలు విస్తరించుచున్నవి.

చైనా-జపాను యుద్ధం

చంకింగు, మే 24:—

చైనా తూర్పుకోస్తాలోనున్న చికియాంగు పరగణా ముఖ్యపట్టణమైన కిన్వాకు 7 మైళ్లదూరములోనికి జపానుసేనలు చేరెను. టుంగ్యాంగు, యీవూ, పూకియాంగ్ ప్రాంతములనుండి నిన్న శనివారము సుమారొక లక్ష జపాను సైన్యము చికియాంగు పరగణాలలోని ముఖ్యపట్టణమైన కిన్వామీదకు భీకరముగా దండయాత్ర సాగించెను. చైనావారు మొండి పట్టుదలతో ఎదిరించుచున్నారు. జపాను సేనలకు తోడ్పాటుగా విమానము లండినప్పటికిన్నీ జపాను సైనికులలో చాలామంది హతులైరి చికియాంగు - కియాంగ్సీ రైలుమార్గముమీద నున్న యీవూ గురువారంనాడు జపానువారి వశమైనది.

కిన్వామీదకు దండయాత్ర

చికియాంగు పరగణా ముఖ్యపట్టణమైన కిన్వామీదకు జపానుసేనలు 3 త్రోవలుగా వచ్చుచున్నవి. రైలుమార్గము మీదనున్న యీవూ వద్దనుండి ఒక సైన్యశ్రేణి మధ్య మార్గంగా వచ్చుచున్నది. ఉత్తరపు వైపునుండి చిమెంటాంగు నదియొక్క ఉత్తరమునుండి ఒకసేన నైరుతిగా వచ్చుచున్నది. ఇది కింటీవైపుకు పోవుచున్నది. దక్షిణదిశనుండి టూంగ్యాంగు మీదుగా పోవుచున్న పెద్ద రాజబాటమీదుగా కిన్వాకు ఆగ్నేయముగా ఉన్న యాంకాంగు వైపుకు మరొక సేన నడచుచున్నది. ఈజపాను సేనల నెదిరించుటకు చైనా ప్రభుత్వము సన్నాహములు చేసినది. త్వరలోనే పెద్ద యుద్ధము అచట జరుగగలదు

చైనాసేనల విజయం

చికియాంగు పరగణాలలో లంగ్ చోంగ్ - కియాంగ్ రాజమార్గంమీదనున్న ఒకమంచి ఆయుధపట్టువంటి ప్రదేశము జపానువారి వశమైయుండెను. దానిని తిరిగి చైనాసేనలు ఆక్రమించి గత బుధవారము నాడు చైనాసేనలు ఇంకను ముందుకుసాగుచున్నవి. జపానుసైనికులలో చాలామంది నష్టమగుచున్నారు.

చికియాంగు పశ్చిమప్రాంతంలో చైనావారు జపానుసేనలను తీవ్రంగా ఎదిరించి పోరాడుచున్నవి. చైనావారికి స్వస్థానమైన చింటాంగ్ యీశాన్యభాగమందున్న ఒక ప్రదేశంవద్ద ఘోరయుద్ధము శుక్రవారము మధ్యాహ్నము జరిగెను.

వియూకు నైరుతిగానున్న టుంగ్యాంగు మీదకు శత్రుసేనలు దండెత్తుచున్నవి వియూ నగరమునకు తూర్పుగాను దక్షిణముగాను జపానుసేనలు చైనాసేనలచే నిరోధింపబడెను.

టూంగ్యాంగు వైపుకు, వియూ వైపుకు పూయాంగ్ వైపుకు పోవలెనని జపానుసేనలు యత్నించుచున్నవి ఆ పట్టణములే కిన్వాకు చుట్టును బహిఃప్రాకారముగా నున్నవి. ఈ ప్రాంతమునకు పోవలెనని జపానుసేనలు యత్నించుచున్నను విశేషించి ముందుకు సాగలేకపోయినవి.

యూనాను పరగణావై జపాను విమానదాడి

బొంబాయి, మే 24:—

యూనాను పశ్చిమ ప్రాంతంలోని అనేక పట్టణములమీదకు శనివారంనాడు బర్మా వైపునుండి 49 జపాను విమానాలు వచ్చినవి 8 బాంబు విమానాలు 6 పోరాట విమానములతో పాయోపానుమీద శనివారం ఉదయం 11-25 గంటలకు దాడిజరిపినవి.

చికియాంగు పరగణాలోని కిన్వాసమీపంలో చైనావారి విమానఘ్న ఫిరంగులవల్ల శనివారంనాడు ఒక జపానువిమానం పడగొట్టబడెను.

హోపేపరగణాలో మిన్యాంగునుండి దక్షిణంగా వచ్చుచుండిన జపానుసేనలు బుధవారంనాడు చైనావారిచే వెనుకకు తరిమివేయబడెను.

యూనానులో వర్షపాతము

యూనానుపరగణాలో వర్షాలు ప్రారంభమైనవి. నదులుపొంగి ప్రవహించును. కుంభవర్షంకురియును. రస్తాలు కొట్టుకొనిపోవును. రహదారులమీద బండ్లు నడువజాలవు. ఇందువల్ల జపానుసేనలు అచటముందుకు సాగలేవు. శ్రేష్ఠమైన చైనాసేనలు జపానుసైనికులను ఎదిరించుచున్నది.

ఈ వర్షాలవల్ల మన్యజ్వరంకూడా జపానుసైనికులను పీడించగలదు.

చైనావారు ఇచటి పరిస్థితులకు అలవాటుపడినవారు. కాని జపానుసేనలు యీ యూనాను పరగణాలో జీర్ణించి కృషించి పోగలవు. 8 వేల అడుగులు మొదలు 10 వేల అడుగులవరకు ఎత్తుగల పర్వత ప్రదేశాలమీద ఇప్పుడుభయసేనలు పోరాడుచున్నవి.

బర్మానుంచి చుంకింగుకుపోయే రోడ్డుగాక, బర్మారోడ్డునుండి పాయోఫానుకద్దకీలీపోయెడి రస్తాఒక్కటి మాత్రమే కలదు. ఈ రస్తాలమీద పోవుచున్న జపానుసేనలకు సంబంధం లేకుండా ఛేదించవలెనని చైనావారు అడ్డగించి మార్గములను నిరోధించుచున్నారు.

బర్మాలో

బర్మాలోని దక్షిణ షాన్ పరగణాలలో మేనెల 20 తేదీ నుండియు జపానుసేనలు చాలావరకు ముందుకుసాగి ఆప్రాంతములను ఆక్రమించుచున్నవి.

మధ్య చైనాలో

చైనా మధ్యభాగంలో హాంకోకుపడమరగా జపానుసేనలు శుక్రవారంనాడు యాంగ్సీ నదిమీద నున్న చియాంగు చాంగ్ మీదకు జపానుసేనలు దండెత్తెను. చైనాసేనలు జపానుసేనలను నిరోధించుచు పోరాడుచున్నవి.

ఆస్ట్రేలియాలో పంచమ పజ్జి ద్రోహులు

20 మందిని అధికారులు నిర్బంధించాలి

సిడ్నీ, మే 24:—

ప్రముఖఆస్ట్రేలియనులను చంపుటకును ముఖ్యమైన రక్షణస్థానాలను ధ్వంసమొనర్చుటకును పంచమపజ్జి వారు కొందరు ఉద్దేశించినవిషయము సిడ్నీ అధికారులకు తెలిసి 19 మంది పురుషులను ఒక స్త్రీని సైనికాధికారులు నిర్బంధపరచి యున్నారు. ఈ నిర్బంధితులు "ఆస్ట్రేలియా ప్రథమఉద్యమానికి" సంబంధించినవారని నమ్మబడుచున్నది. జపానుసేనలు ఆస్ట్రేలియాకు దండయాత్ర చేసినసమయమున ఆ సేనలకు తోడ్పడేందుకు యీ పంచమపంజ్జివారు ఉద్దేశించి యున్నట్లు తెలుస్తున్నది.

ఉత్తర ఫ్రాన్సుమీద దాడి

లండన్, మే 24:—

ఈవారాళ సాయంత్రం మన పోరాట విమానాలు ఉత్తర ఫ్రాన్సుమీద దాడి సలిపి రెండు శత్రు పోరాటవిమానాలను నాశమొనర్చెను. మన విమానాలన్నీ క్షేమంగా తిరిగి వచ్చెను. అని విమాన మంత్రివర్గ ప్రకటన యీవారాళ రాత్రి తెలిపెను.

మాల్టామీద శత్రువిమానదాడి

మాల్టా, మే 24:—

ఆమ కేమీ నష్టంలేకుండా ఆర్. ఏ. యఫ్. పోరాట విమానాలు యీవారాళ మాల్టామీద నొక జర్మను బాంబరును కూల్చినట్లు ఈవారాళ రాత్రి వెలువడిన విమానమంత్రివర్గ ప్రకటన తెలుపుచున్నది. శనివారం రాత్రి శత్రుపోరాట విమానాలు బాంబర్లు మాల్టామీద కొన్ని బాంబులు పడవేసెను. ఈవారాళ శత్రువిమానాలు గస్తీ చర్యలతో తృప్తిపడెను.

జర్మనీపై మెక్సికో యుద్ధప్రకటన

శుక్రవారంనాడు జరుగును

ప్రజలలో ఉద్రేకము - ఆక్సిసుపట్ల ప్రతికూలప్రదర్శనలు

మెక్సికోనగరం, మే 24:—

గాయాలమూలమున మరణించిన పెట్రోలియంలారీ డ్రైవరు అను నూనెనావకు చెందిన నావికునిశవము మెక్సికోనగరమున సేమనల థియేటరులో యుండెగా దానిని దర్శించుటానికి విశేషజనం ఎగబడుచున్నారు రాత్రుళ్లలో నూర్లకొలది పోలీసులు నగరమును కాపలాకాస్తూ ముఖ్యముగా అక్షరాజ్యాల ఆస్తిమీద ప్రత్యేకముగా జాగరూకత కలిగియున్నారు. నగరంలో సహజమైన ప్రశాంతత యుంటూనేయున్నది. ఆదివారంనాడు జరిగే కార్మికుల ప్రదర్శనసమయమునకూడా బందోబస్తుగాను పోలీసులయు సైనికులయు కాపలా యుండును.

యుద్ధం ప్రకటించాలనేకోరిక క్యాబినెటువారికన్నను ముఖ్యంగా వామపక్షమువారును కార్మికసంఘాలును తెలిపియున్నవి. కాబినెటువారు ప్రజాభీష్టమునుపరించి నిర్ణయానికి వస్తూ శుక్రవారంనాడు యుద్ధం ప్రకటించగలరని ఎంచబడుచున్నది. మెక్సికో కాంగ్రెసు గురువారంనాడు ఖండితముగా సమావేశంకాగలదు. ఆ మరుసటిరోజున యుద్ధప్రకటన జరుగునని ఎంచబడుచున్నది.

అధ్యక్షుడు బహిరంగసభకు హాజరు కానుండుట

మెక్సికో వర్తకనావను ముంచినందుకు ఆక్సిసురాజ్యాలచర్యను ఖండించుటకై ఇక్కడ ఆదివారంనాడు జరిగే బ్రహ్మాండమగు బహిరంగసభకు మెక్సికోఅధ్యక్షుడు కమాంగారు హాజరవుతారు.

ఆక్సిసువారు మొదటిపర్యాయంగా ముంచిన పెట్రోలియంలారీలో అనునావలో పజీవులైన నావికులు యిక్కడ చేరగానే యొప్పస్వాగత మొసగబడెను.

ప్రజలఉద్రేకము

జలాంతర్గామిదెబ్బకుగురియై ప్రాణము బాసిన ఒక మెక్సికనునావికుని అంత్యక్రియలసమయమున యీవారాళ మెక్సికోనగరమున గొప్ప జనసమూహముకూడి ఆక్షరాజ్యాలమీద యుద్ధం ప్రకటించాలనుగోష పెట్టిరి. మెక్సికనకార్మికుల ఫెడరేషనువారు ఏర్పాటుచేసిన యీ ప్రదర్శనమునందు లక్షకుపైగా జనులు పాల్గొనిరి.

కొత్తరకం చిచ్చుటార్పిడో

న్యూయార్కు, మే 24:—

మెక్సికో సింధుశాఖలో రెండుమారులు ప్రయోగింపబడిన టార్పిడోలలో ఒకటి కొత్తరకం చిచ్చుటార్పిడో అయినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. మంగళవారంనాడు దెబ్బతీయబడినదానా వెంటనే నిప్పంటుకొని నావికులు దేలాటిపని సాధించలేకపోయిరి. రేడియోయంత్రంకూడా చెడిపోయెను 21 మంది జనులు చనిపోవుటో లేక బలమంగా గాయపడుటో జరిగెను. రెండుమారులు జరిగిన పోటులలో మొత్తంమీద 57 మంది నష్టమయిరి. అనంతరము ఆనావ తిన్నగా ఒకరేవుకు చేర్చబడెను. (రాయిటరు)

ఆక్యాబు విమానాశ్రయంపై మరొక దాడి

బర్మాలో శత్రుపడవలకు దెబ్బ

న్యూఢిల్లీ, మే 24:—

బ్రిటిషు విమానములు మే 23 న బర్మాలో అనేక శత్రుస్థావరములపైన దాడిజరిపినవని బర్మాగురించిన అధికార ప్రకటన తెలిపినది. చాలా తక్కువ ఎత్తునుండే. ఆక్యాబు విమానాశ్రయముపైన బాంబులువేయగా ఆరోహణమార్గమునకు, భవనములకు అవి తగిలినవి నేలమీదనుండిన విమానములపై మరఫిరంగులు ప్రయోగించి వాటిని పాడుచేసినవి. ఆక్యాబుకు దక్షిణమున క్యాకపూయాలోని బారకాసులు, స్టోరుభవనములపైన జయప్రదంగా బాంబులు వేయబడెను.

వాయవ్యబర్మాలో చిండ్విను నదిమీద శత్రు రాకపోకలనుఛేదించ హీంబాంబబర్లు చీకాకు పరచుచునే యుండెను. పడవవంతెనకు సూటిగా బాంబు తగిలించబడెను. చిండ్విను నదిమీద కాలెవాకు వెళ్లుచుండిన పడవలపై మరఫిరంగులు ప్రయోగించబడెను. ఈ చర్యలకు వెళ్లినవాటిలో మన విమానమొకటి తిరిగిరాలేదు.

రెండోయుద్ధరంగం ఏర్పరచాలి

బ్రిటిషుకమ్యునిష్టుల ప్రదర్శనం

గ్యాలాచర్‌గారి ఉద్బోధ

లండన్, మే 24:—

ఈవారాళ ట్రఫాల్గరుస్క్వాయరులో జరిగిన ప్రదర్శనానికి సుమారు 50 వేలమంది కమ్యూనిస్టులు హాజరైరి. ఈస్థలములో యింతకు పూర్వంయింత పెద్దప్రదర్శనంఎన్నడూ జరుగలేదు.

రెండోయుద్ధరంగ ఏర్పరచాలని యీ సభ ఏకగ్రీవముగా ప్రకటించెను.

పార్లమెంటుసభ్యుడుడబ్ల్యు. గ్యాలాచర్ గారిట్లు ఉపన్యసించికి బ్రిటనుమీద శత్రు దండయాత్రకు మనము సర్వసిద్ధంగా నుండవలెనని హెచ్చరిక గావింపబడుచున్నది సిస్యాతో పోరవలసినబాధ్యతయును, అమిత దేశాలను ఆధీనంలో నుంచుకోవలసిన బాధ్యతయును కలిగియున్న జర్మనీకే మనమీద దండెత్తటానికి శక్తియుండేయెడల యూరోపుపై దండెత్తటానికి నిశ్చయముగా మనకుకూడా సామర్థ్యంకలదు అట్టికార్యచరణకు గడంగుటకు యిదియే మంచితరుణం

నైరృతి పసిఫిక్‌లో మిత్రమండలి దాడులు

16 జపాను బాంబర్లు, 11 ఫైటర్ల నాశనము

మెల్బోర్న్, మే 24:—

గతవారం నైరృతి పసిఫిక్ ప్రాంతమున మిత్రమండలి విమానములు శత్రుస్థావరములపై విజృంభించి దాడులను జరుపుట ఆ వారం యుద్ధచర్యలలో విశేషము. జపానువారికి ఏమాత్రం తెలిపియివ్వక, మిత్రమండలి విమానములు దాడులుజరిపినవి. లే (ఒకనాడు మూడుసార్లు), కోపాంగు, రెండుసార్లు, రాబాలు, డెబాయినీలంక, డిలి (టిమూరు) మొదలగు స్థలములపై దాడులు జరుపబడెను గతవారంలో ముఖ్యంగా గమనింపదగిన సంగతులు ఏమనగా, జపానువారికి విమానములు చాలా నష్టమయినవి. మన విమానములకారు అడ్డగించుటకు చేసిన యత్నములు నిరుపయోగమైనవి. 16 జపాను బాంబర్లు 11 ఫైటర్లు నాశన మొనర్చబడినవి. 23 విమానములు పాడుచేయబడినవి యీ దుశత్రురవాణానావలు బహుశా నాశనమైనవి. ఒక టాంకరు పాడుచేయబడెను. జలాంతర్గామి చర్యవల్ల ఎనిమిదంగళములు శత్రుక్రూయిజరు, రెండు పరుకు నావలు ముంచబడినవి. శత్రువుకు ఇంతగొప్ప నష్టము కలుగగా, మిత్రమండలి విమానము ఒక్కటే నష్టమైనదని అధికార ప్రకటనలు తెలిపినవి.

జపానువిమానములు పోర్టు మోర్స్బీపైన దాడిజరుపుటకు మూడుసార్లు ప్రయత్నించినవి. (ఒకసారి 34 బరువుబాంబర్లు, 16 జీరోఫైటర్లు వచ్చినవి. కాని ఫలితం చెప్పదగినదిగాదు. తక్కిన రెండుసార్లు 9, 12 ఫైటర్లువచ్చి మరఫిరంగులతో దెబ్బతీయ యత్నించినవి. కాని వాటిని జయప్రదంగా మనవిమానములు అటకాయించి నష్టపరచి తరిమివేసినవి. మిత్రమండలి విమానములకు నష్టం ఏమీ కలుగలేదు.

పునకనావు విమానాశ్రయంపై దాడి

లండను, మే 25:—

ఆస్ట్రేలియాలో మిత్రమండలి ప్రధాన కార్యాలయం వారిట్లు ప్రకటించిరి:—న్యూబ్రిటను, రాబాలు, పునకనావు విమానాశ్రయముపై మన విమానములు దాడి జరిపి, నేలమీదనుండిన శత్రుబరువుబాంబర్లకు అమిత నష్టము కలిగించినవి: 20 శత్రువిమానాలు జట్టు ఉండిన ప్రాంతమున 20బాంబులు పడవేయబడినవి. అవన్నీ ఆప్రాంతమున పడినవి. రెండు బాంబులు సూటిగా తగిలినట్లు గమనించబడెను. అనేక విమానములు తగలబడినవి. ఒక భవనము కాలి, మంటలు రేగుచుండెను. విమానశతఘ్నులు తీవ్రంగా ప్రయోగింపబడెను, గాని శత్రుఫైటర్లు అడ్డురాలేదు. మన విమానమొకటి తిరిగిరాలేదు"

న్యూజీలాండు పసిఫిక్ సర్వసేనాని

వెలింగ్టను, మే 25:—

న్యూజిలాండుయొక్క పసిఫిక్ బలములకు సర్వసేనాని ఆయినరియర్ అడ్మిరల్ ఘోరంలో ఇవారాళ (సోమవారం) వెలింగ్టనుకువచ్చెను. ఆతనికి ప్రధాని ఫ్రేజరు, మంత్రులు, స్టాఫ్ ప్రధానాధికారులు స్వాగతమిచ్చిరి. ఆతడు ఇవారాళ యుద్ధ మంత్రివర్గంతో సంప్రదించును.

జపాను పార్లమెంటు

80 వ ప్రత్యేక సమావేశం నేడుదయమున జరుగును

టోకియో, మే 25:—

ఎక్కువగా నిరీక్షింపబడుచుండిన జపాను పార్లమెంటు 80 వ ప్రత్యేక సమావేశం యీవారాళ ప్రొద్దున ప్రారంభము కానున్నది. జపానుదేశంలో యుద్ధసన్నాహాలు యింకా విశేషంగా అభివృద్ధి చేయుటయు. ప్రజల ఉత్సాహమును పెంపొందించుటయు యీ పార్లమెంటుసభ ఉద్దేశ్యమైయున్నది. నావలను నిర్మించటానికి పూనుకొన్న స్కీముకు పార్లమెంటుఅనుమతి కోరబడును.

మధ్యప్రాచ్యరంగము

సర్టీజలసంధిలో శత్రు వర్తకనావకు దెబ్బ

కెయిరో, మే 24:—

మధ్యప్రాచ్య వైద్యాధికార ప్రకటన ఇట్లు తెలిపినది:—

"గస్తీదళ సంచలనము సాగుచునేయున్నది. మరి చెప్పదగిన విశేషములేదు."

మధ్యప్రాచ్య విమానశాఖవారు ఇట్లు ప్రకటించిరి:—

"మే 23 శనివారంనాడు పైరినేకాలో బాంబరు, ఫైటరు సంచలనము హెచ్చుగా జరిగినది డెర్నాలో శత్రు విమానావతరణ ధూమ్రమైన గట్టిగా బాంబులు వేయబడినవి. టిమిమీ ప్రాంతమున మన ఫైటర్లు ఒక జర్మను ఫైటరును కూల్చివేసినవి. ఇతరత్ర శత్రు లారీలపై దెబ్బ తీయబడెను. సర్టీ జలసంధిలో ఒక శత్రు వర్తక నావకు ఫిరంగుండ్లు, మరఫిరంగిగుండ్లు, తగిలించి, కదలకుండా చేయబడెను. శనివారం రాత్రి మర్సూబా విమానాశ్రయముపైన మరల బాంబులు వేయబడెను, శుక్రవారం రాత్రి ఉత్తరాఫ్రికా కోస్తా ప్రాంతమున విమాన శతఘ్నులు ఒక జర్మను బాంబును సముద్రములోనికి కూల్చినవి. ఆ బాంబరు నిబ్బందిని తర్వాత పట్టుకొనిరి. శుక్రవారం రాత్రి మాల్టాలో మన రాత్రిపైటర్లు ఒక ఇటాలియను బాంబరును కూల్చినవి: శనివారం ఉదయమున మాల్టాపై శత్రు విమానములు మరల దాడి జరిపినప్పుడు రెండు ఇటాలియను విమానములను మన ఫైటర్లు నాశనమొనర్పినవి. ఆ అన్ని చర్యలకు వెళ్లినవాటిలో మన విమానములు నాలుగు తిరిగిరాలేదు."

ఐస్‌లాండులో ఆస్ట్రేలియా సేనలు

స్టాకోము రేడియోవార్త

లండన్, మే 24:—

ఐస్‌లాండులో ఆస్ట్రేలియాసేనలు అరదెంచినట్లు లండనులో అందిన స్టాకోము రేడియోవార్తలు తెలుపుచున్నవి.

ఈవార్త న్యూయార్కులో స్థిరపడలేదు. అయితే కొన్నాళ్లనుండి రాయలు ఆస్ట్రేలియను విమానదళపు సభ్యులు కొందరు ఐస్‌లాండులో నుంచబడియున్నారని మాత్రం తెలుపబడెను.

అమెరికా రవాణానావ

కరిబియను సముద్రమున ముంచబడెను

వాషింగ్టన్, మే 24:—

ఒక చిన్న అమెరికా రవాణానావ కరిబియను సముద్రములో టార్పిడో చేయబడినట్లు నౌకాశాఖప్రకటన తెలుపుచున్నది పజీవులను నావికుల దరిచేర్చబడిరి.

ఇంగ్లాండుపై శత్రు విమానదాడి

ఒక బాంబరు కూల్చబడెను

లండన్, మే 25:—

నిన్నరాత్రి ఇంగ్లాండు దక్షిణతోస్తాలో నొక శత్రుబాంబరు విమానం కూల్చబడినట్లు యిక్కడ తెలిసెను.

టర్కీనావ ముంచబడుట

జలాంతర్గామి ఎవరిదో తెలియదు

ఇస్లాంబుల్, మే 25:—

చెఫాచెఫిక్ అను 550 టన్నుల టర్కీనావ నల్లసముద్రంలో బల్గేరియా జలతీరంలో వారిలోస్ అగ్రమువద్ద ఎవరిదో తెలియని ఒక జలాంతర్గామిచే ముంచబడెను. ఆనావ కెప్టెను 9 మంది నావికులు ప్రాణముతో తప్పుకొనిరి. ఈ చెఫాక్ అనేనావ బల్గాస్ అనే బల్గేరియారేవునుండి ఇస్తాంబుల్‌నకు తిరిగివచ్చుచుండెను. అయిదు రోజులలోగా టర్కీనావ ముంచబడుట యిది రెండోపర్యాయము.

కెర్చ్ విజయానంతరము

నల్లసముద్రంలోని రషియను నౌకాదళముపై జర్మను విజృంభణము

ఖార్కోవు రంగంలో జర్మనుటాంకుల క్రొత్తపద్ధతులు విఫలమయ్యెను

ఇజియం - బార్వెంకోవోనుండి వచ్చు జర్మనులతో యుద్ధము

మాస్కో, మే 25:—

"కెర్చ్ ద్వీపకల్పములో జర్మను విజయమునకు ముఖ్యకారణము ఇతర రంగములనుండి క్రిమియాకు వచ్చిన వందలకొలది జర్మను విమానములే. కెర్చ్ యుద్ధవిజయానంతర మిప్పుడు జర్మనులు, నల్లసముద్రములో రషియను నౌకాదళమునకు స్థానముగా నున్న సేవులపై జంకర్ హియెంకెల్ మెసరస్మిట్సు క్రొత్తరకపు విమానముల మొత్తమలను పంపి పెద్దయెత్తున దాడి సలుపుచున్నారు. ఇంతవరకు వచ్చిన విమానములను చెదరగొట్టి వానికి చాల నష్టము గలుగజేసిరి. ఈ దాడి మొదట 21 వ తేదీ జరిగెను. అపుడు నాలుగు జర్మనువిమానములు కూల్చబడెను." అని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు.

లండను, మే 25:—

నల్లసముద్ర నౌకాశ్రయములమీద జర్మనువిమానసమూహములు జరిపినదాడులు ఇంతవరకు ఫలవంతములు కాలేదు. ఒక దాడిలో 4 జర్మనువిమానములు కూల్చబడెను.

జర్మను విమానదళముల ఎత్తుగడ

జర్మనులు తమ విమానతండములను ఒకచోటినుండి ఒకచోటికి మార్చుచున్నారు యుద్ధము జరుగుచోట జర్మను విమానములే అధికసంఖ్యగానుండునట్లుచేయుట జర్మను ఉద్దేశ్యము. ఖార్కోవురంగమునకు ఈ విధముగా ఇతర చోట్లనుండి అనేక జర్మను విమానములు వచ్చినవి. ఐనను రషియను పురోగమనమును అవి నిలువరింపజాలటలేదు కాని కెర్చ్ ద్వీపకల్పమునకు పంపిన జర్మను విమానములు మాత్రము అచ్చట విజయము సాధించెను. అచ్చట విజయమునకు జర్మను విమానసంఖ్యాధిక్యతయే కారణము.

ఖార్కోవు రంగం

మాస్కో, మే 24:—

ఖార్కోవు రంగ యుద్ధమును గురించి రషియను ప్రకటన:—

"ఖార్కోవు పట్టణము వంకర ముందుకుపోవు నుద్దేశ్యముతో రషియనుసేనలు జర్మనుసేనలపై 24 వ తేది దాడులు సాగించినది.

ఇజియం-బార్వెంకోవో ప్రదేశమునుండి వచ్చు జర్మనుసేనలను నిలువరించి వారిపై భీషణముగా పోరెను. శత్రువుకు విశేషనష్టము కలిగినది. ఖార్కోవు రంగంలో ఇచ్చటమాత్రము రషియనుసేనలు దాడులు ప్రారంభించుటకు బదులు, జర్మనుదాడులను కాచుకొనుచు స్వరక్షణ ప్రయత్నములలో నున్నవి. ఇచ్చట యుద్ధములో శత్రు కాల్బలములతోపాటు శత్రుటాంకులుగూడ పాల్గొనినవి.

ఒకచోట జర్మను సేనను వెనుకకు నెట్టవలెను 7 జర్మను టాంకులు నష్టమయ్యెను. 300 మంది జర్మనులు మరణించిరి."

మే 23 వ తేది 24 జర్మను విమానములు నాశనమయ్యెను. రషియను విమానములు ఏడు మాత్రమే కూలెను."

శత్రుటాంకులు మరల ప్రాతపద్ధతుల ననలంబించుట

ఖార్కోవు రంగంలో జరుగుచున్న టాంకు యుద్ధములను గురించి రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాసెను:—

"ఖార్కోవు రంగంలో రషియనులు ప్రారంభించిన దాడిని ఎదుర్కొనునపుడు జర్మనులు మొట్టమొదట తమ టాంకులను వీలైనంత మితముగా వాడుటకు నిశ్చయించిరి. కొలది టాంకులు పంపుటవల్ల ఆటాంకులు నాశనమగుటకప్పుడే పెద్ద ప్రయోజనము కనుపింపకుండగ అనేకటాంకులను మొత్తములుగా యుద్ధమునకు పంపిరి. అందువల్లను లాభము కనబడలేదు. ఎక్కువ టాంకులను పంపినకొలదిని ఎక్కువ టాంకులు నాశనమగుచుండెను. ఇది కాదనుకొని మరల కొలదిటాంకులను పంపజొచ్చిరి. ఈకొలది టాంకుల సంపులు రషియను పురోగమనముయొక్క ఉరవడికి ఏమూలకును చాలలేదు. కనుక ఇప్పుడు జర్మనునేనాని యస వాన్ బాక్ గారు మరల అనేకటాంకులను మొత్తములుగాచేర్చి పంపుటకు నిశ్చయించిరి. గత 24 గంటల నుండి ఈ యుద్ధ తంత్రమునే జర్మను లవలంబించుచున్నారు. ఈమగ్గ కొలది టాంకులను జర్మనులు పంపుటలో ఉద్దేశ్యము, కొలది టాంకుల సంపులు మొదటపోయి రషియను టాంకుదళముయొక్క పార్శ్వభాగముల నటకాయించి నిందరవందర యొనరించుననియు, తరువాత పెద్దటాంకుల సమూహములను రషియను టాంకుదళముయొక్క మధ్యభాగముపై విజృంభించవచ్చుననియును పార్శ్వభాగముల నోడించిన కొలది టాంకులును ఈ పెద్దటాంకులను కలసి రషియను టాంకుదళమును పూర్తిగా చుట్టుముట్టవచ్చుననియును. కాని రషియనులు తమ టాంకుదళముయొక్క పార్శ్వభాగములు దుర్బేధ్యములగ పన్నియుంచుటచేత, వీటిని ధ్వంసముచేయుటకు ముందుకుపోయిన కొలది జర్మనుటాంకులు తామే నాశనమగుట తట్టస్థించెను. రషియను టాంకుదళము యొక్క పార్శ్వభాగములను, ఏమియుచేయజాలక పోవుటవల్ల జర్మనులు రషియను టాంకుదళముయొక్క కేంద్రభాగము మీద విజృంభించుట కవకాశము చిక్కలేదు. పార్శ్వభాగములను మొదట జయించి రషియను టాంకుదళము యావత్తును చుట్టుముట్టుటకు ప్రయత్నింపగా చివరకు రషియను టాంకుదళముయొక్క పార్శ్వభాగములే విజృంభించి జర్మను టాంకులనే చుట్టుముట్టు పరిస్థితి యేర్పడెను. అందుచేత ఈ తంత్రము పనికిరాదని గ్రహించి మరల పూర్వమువలె రషియను టాంకుదళముల నెదుర్కొనుటకు అనేక జర్మను టాంకుల మొత్తములను యెదురుగా పంపు పద్ధతియే శరణ్యమని జర్మనులు నిశ్చయించుకొనిరి. రషియను టాంకుదళముల పార్శ్వభాగములను మాత్రము ఓడించి ముందుకుపోయి ఒక వంతెనను చేరుకొను ప్రయత్నము విఫలమైనందువల్ల రషియను టాంకుదళములను సర్వసంపూర్ణముగా నాశనము చేసినగాని ముందుకుపోవుటకును ఆ స్థలమును పట్టుకొనుటకు వీలులేదని జర్మనులు తలచి అందుకుగాను గత 24 గంటలుగా తమ టాంకులను విశేషసంఖ్యగా పంపుచున్నారు. ఇందువల్ల యింతవరకు ప్రయోజనము కలుగలేదు.

టాంకులను జర్మనులు మరల విశేషసంఖ్యగా ఉపయోగించుచున్నను ఇంక పూర్వపు సంఖ్యకు రాలేదు. ఖార్కోవు యుద్ధారంభమున జర్మను టాంకుల సంపులో ఒక్కొక్క దానిలోను 250 టాంకు లుండెను. ఇప్పుడు 140 టాంకు లుంటున్నవి.

టాంకుల మరమ్మతు

ఖార్కోవు రంగములో చెడిపోయినటాంకుల మరమ్మతుకు జర్మనులు సమీపమునకే కగిన ఏర్పాట్లు చేసియుంచిరి. మరమ్మతుకు వీలైన జర్మను టాంకులన్నియు అతిత్వరితముగా మరమ్మతై మరల యుద్ధసన్నద్ధ మగుచున్నవి.

మధ్యరంగం

మాస్కో, మే 24—

మధ్యరంగంలో (స్మాలెన్స్క్ ప్రాంతమున) జర్మనులు టాంకుదళముల సహాయముతో దాడులు ప్రారంభించి తమ స్వాధీనములో నున్న ప్రదేశమును హెచ్చించుకొనజూచుచున్నారు.

లెనిన్గ్రాడ్ రంగం

మాస్కో, మే 24:—

కాలినిన్-లెనిన్గ్రాడు రంగమును గురించి రషియను ప్రకటన యిట్లు తెలుపుచున్నది:-

"జర్మను సైనికులను సైనికాధికారులను 2 వేల మందిని హతముచేసితిమి. చాలా జర్మను టాంకులను ఎనిమిది ఫిరంగులను 71 లారీలను 39 మరఫిరంగులను ధ్వంసము చేసి, 20 వేల వరుసల ముందుగుండ్లను మరఫిరంగులను వశపరచుకొంటిమి. 4 జర్మను విమానములు కూలెను."

రషియనుయుద్ధనావ ఘనకార్యము

మాస్కో, మే 25:—

కెర్చ్ యుద్ధముయొక్క చివ్వదళలో కెర్చ్‌తీరమునకు సమీపమున రషియనుయుద్ధనావ యుండి, తీరమునకున్న రషియను సైనికులకు సహాయముచేయుచుండెను. జర్మను టాంకులు తీరమునకు వచ్చి యుద్ధనావపై ఫిరంగిగుండ్లు ప్రేల్చెను. కెర్చ్‌నుండి రషియనుసైనికులను నావలపై బయటికి జేరవేయువరకు ఈ యుద్ధనావ జర్మనులపై ఫిరంగిగుండ్లు ప్రేల్చుచునే యుండెను ఈ యుద్ధనావసహాయము లేకుండా కెర్చ్‌లోని సైనికులు తప్పించుకొని బయట పడగలిగెడివారు కారు. (యూటరు)

తెలంగాణాకు ఒకేప్రాంతీయాధికారి

కరోడ్డిరిపన్నును తీసివేయవలెను

నైజాముప్రభుత్వమునకు నిజాం ఆంధ్రమహాసభాధ్యక్షుని కోరికలు

ధర్మవరంలో నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ సమావేశ వివరాలు

(స్వకీయ విలేఖరి)

మకాం ధర్మవరం, మే 23: — నేటిదినం వరంగల్ జిల్లా ధర్మవరం గ్రామంలో నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ 9 వ సమావేశం హైకోర్టువకీలు శ్రీ మాదిరాజు రామకోటేశ్వర రావుగారి అధ్యక్షతను ప్రారంభమయ్యెను.

మధ్యాహ్నం 9 జతల ఎడ్లబండి మీద మేళతాళములతో ఆహ్వానసంఘము వారు అధ్యక్షుని ఊరేగింపు జరిపిరి.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ పరచరంగారావుగారు అధ్యక్షునకు ప్రతినిధులకు స్వాగతమొసంగిరి. (వీరి ఉపన్యాస సంగ్రహము రేపటిదినము ప్రకటింపబడును.)

అధ్యక్షోపన్యాసము

పిమ్మట శ్రీ రామకోటేశ్వర రావుగారు అధ్యక్షతవహించి తమ ఉపన్యాస మొసగిరి.

దేశరక్షణబాధ్యత

ప్రథమమున ప్రస్తుత యుద్ధ పరిస్థితుల గూర్చి మాట్లాడి శత్రుదాడి ఆసన్నమవుచున్న ఈ సమయంలో దేశరక్షణ ప్రధాన విషయమైనదనియు, ప్రజానాయకులే దేశరక్షణబాధ్యత వహించుట అవసరమనియు చెప్పిరి. హైదరాబాదులో రక్షణ విషయమై మాట్లాడుచున్నట్లు చెప్పిరి:—

మన దేశమున 8 జిల్లాలకు సంబంధించిన ఆంధ్రోద్యమము 5 జిల్లాలతో సంబంధించిన మహారాష్ట్రోద్యమము 3 జిల్లాలకు సంబంధించిన కర్ణాటోద్యమము జాతిమత విచక్షణ లేకుండా సక్రమపద్ధతులవెంట పనిచేయుచున్నవి. ఇవి ఒకే ఉద్దేశ్యానుసారము పనిచేయుచున్నవి. ఈ ఉద్యమములలో పనిచేయు కార్యకర్తలలో పెక్కురు ప్రజాస్వామ్య ప్రభుత్వాదరమును బడసియున్నారు. అట్టివారియందు విశ్వాసముంచి దేశరక్షణ బాధ్యతను వారికి పంచియిచ్చి దేశరక్షణా కర్తవ్యమును నెరవేర్చింప జేయవలెనని నేను మనవి చేయుచున్నాను.

ప్రజలలో అన్యోన్యము పరస్పరసహాయము అధికముకావలయుననియు, ఆహార పదార్థములను రైతులు అధికముగ పండించవలెననియు చెప్పిరి.

ఆంధ్రోద్యమము

ఉద్యమ పితామహులగు శ్రీయుత మాడపాటి హనుమంతరావు పంతులుగారిచే యీ ఉద్యమము స్థాపింపబడిన 20 సం॥రముల నుండి చల్లనినడకను పనిచేయుచున్నది. బాల్య, విద్యాదిదశలు గడపి స్వాతంత్ర్యేచ్ఛ దశకు ప్రాప్తించినది. ఇప్పటివరకు విభిన్న మండలములలోను మహాసభలు చేసి దేశావసరములను, ప్రజలకును ప్రభుత్వమునకును తెలిపియున్నారు. ముఖ్యముగా రైతుల కష్టనష్టములను విచారించి ప్రభుత్వమునకు నివేదించియున్నాము. అందు ముఖ్యముగా పాతభావులక్రింద తీసుకొనబడుచున్నతిరి (పల్లపు) బాగాయితి పన్నుల తగ్గింపును, గమనించతగినవి. ప్రస్తుతము బాగాయితి ధారాలలో 2/3 వంతువరకు శిస్తు అపబడుచున్నది. తిరి (పల్లపు) శిస్తుల తగ్గింపును గురించి ఆలోచించుటకై, ప్రభుత్వమువారు ఏర్పాటుచేసి కొందరి అభిప్రాయములను తీసికొనియున్నారు ఇంకనెన్నియోవిషయములం ప్రభుత్వమువారికి స్పష్టముగా తెలిపి సౌకర్యములను పొందవలసియున్నది.

నిర్మాణము

అన్నిజిల్లాలలోను సక్రమపద్ధతిలో జిల్లాసంఘములు పనిచేయుటలేదు. కొన్ని తాలూకాలలో సంఘములే లేవు. గ్రామవాసులనీతి అధ్వాన్నముగా నేయున్నది. మన రాజ్యమున 80 లక్షల ఆంధ్రులున్నారు. గాని ఉద్యమమునకు చేరిన ప్రాథమికసభ్యులసంఖ్య స్వల్పముగా నున్నది. ఈలోపమునకు ప్రచారము ప్రబోధము బాగుగా జరుగకుండుటయే కారణము. గాన ఇకముందు జిల్లా తాలూకాసంఘముల కార్యకర్తలు ప్రచారభారము వహించి, విరివిగా సభ్యులను చేర్పవలెను.

రాష్ట్రాధ్యక్షులపాల్గొనజాలము

ఆంధ్రదేశము మన నిజాం ప్రభుత్వంలోని ఎనిమిది మండలములేగాక, చాల విశాలమైనది. బ్రిటీషు పరిపాలన క్రింది 1 కోటి 80 లక్షల ప్రజలు గల 18 మండలము లున్నవి. మైసూరు రాజ్యమున ఒక జిల్లాయున్నది. బస్తరురాజ్యమున కొంతభాగమున్నది. నాగపూరు రాజధానిలోకూడా నివసించుచు ఒక తాలూకాయున్నది. యివన్నిటితో చేరిన సమగ్రాంధ్రదేశము చాలా గొప్పది యిదిగాక మన ఆంధ్రులు, తమిళ, కర్ణాట, మరాట మొదలగు యితర ప్రాంతములలోను, బర్మాలోను స్థిరనివాసము లేర్పరచుకొనియున్నారు. వీరందరి కొరకు మనమేమియు ప్రయత్నము చేయజాలము. మన ప్రయత్నము నిజామాంధ్ర మండలములు వరకనియే మనము స్పష్టపరచియున్నాము. బ్రిటీషు ఆంధ్ర దేశీయులు ప్రత్యేక రాష్ట్రనిర్మాణము కొరకు రాజకీయముగా చేయు ప్రయత్నములో మనము పాల్గొనజాలము. గాని నైతికముగాను, భ్రాతృభావముతోను, మనము వారి అభివృద్ధినే కోరెదము. గనుక ప్రత్యేకాంధ్రరాష్ట్రము లభించుట మనకును సంతోషదాయకము. మన ఓరుగల్లుకు సమీపమున ఉత్తర సర్కారులలోని మధ్యాంధ్రదేశమునన్న బెజవాడలో రాజధానికి ముఖ్యపట్టణమై, మహాబూబు నగరమున జిల్లాకు సమీపమున రాయలసీమలోని (దత్తమండలములలో) అనంతపురమున విశ్వవిద్యాలయము నెలకొల్పబడిన యాంధ్రులును సుహృద్భావముతో ఆనందించవచ్చును. ప్రత్యేకాంధ్రరాష్ట్రము కొరకు నిరంతర కృషిసల్పుచున్న మహాసభాధ్యక్షులు శ్రీమహారాజకుమార్ సర్ విజయానంద గజపతి దేవుగారిని అభినందించవలసి యున్నది.

తెలంగానా ప్రత్యేకత

పాకిస్థాన్‌వంటి కోరిక మనము కోరకూడదు గాని ప్రభుత్వముయొక్కయు, ప్రజలయొక్కయు సౌకర్యములకొరకు సాధ్యమైనంతవరకు ఆంధ్రమండలము లన్నియు ఒకే ప్రాంతమున నుండి ఒకే ప్రాంతీయాధికారిలోబడియుండుట శ్రేయోదాయకము గాన యానదాంధ్రమండలములలో రెండు సుబేదారీలకు బదులు సదర్ నిజామత్ సివిల్ తెలంగానా అను మహాకమును పూర్వమువలె నుంచి, మరికొన్ని యితర పరిస్థాల ప్రాంతీయ సౌకర్యస్థానములుకూడా ఓరుగల్లునందు ఏర్పాటు చేసిన తెలంగానా అనాదిప్రాముఖ్యతను కాపాడి ఆంధ్రుల ఆంధ్రత్వమునకు ప్రోత్సాహ మొసంగవలెనని దొరతనమువారిని కోరవలెను.

పరిశ్రమలు

మన దేశపరిశ్రమ లెన్నియో క్షీణించుచున్నవి. ఓరుగల్లు తివాచీలు, జంపఖానాలు, నవారు, జగిత్యాల పెంబర్తి గ్రామముల వెండిపని, కోరట్ల కాగితములు, సిద్ధిపేట పట్టువస్త్రములు మొదలగు పరిశ్రమలు ప్రజాసహాయమును కోరుచున్నవి. యింతేకాదు ముఖ్యమైనవి ఖద్దరు. ఇది కావలసినంత దొరకుటలేదు. ఖద్దరు రంగదులు బిరిబిగా నుండవలెను. రాట్నములు, మగ్గములు, ఇంటివద్ద నెలకొల్పబడవలెను. ఖద్దరు పరిశ్రమకు ప్రోత్సాహ మివ్వగలందులకు ప్రభుత్వమువారు ఒక స్కీము మంజూరుచేయించియున్నారు. నేతపరిశ్రమకు 40 లక్షలు మంజూరీ అయివున్నది. ప్రభుత్వమువారి ఆదరము ప్రశంసనీయము.

రైతుసమస్యలు

1. బందోబస్తు విధానము. మద్రాసు పెసిడెన్సీ విధానమువలె నుండుటయు, అన్నికాగితములకు రహస్యము లేకుండా సక్లిప్తించుటకును వుత్తరువులు కావలసియున్నవి.

2. తిరిధారాలకొరకు ఏర్పాటుచేయబడియున్న కమిటీలలో ప్రాంతీయ మహాసభాసంఘముల పక్షమున పేర్కొనబడిన మరికొందరి అనుభవజ్ఞుల సాక్ష్యమును తీసికొని త్వరలో పల్లపు ధారాలను తగ్గించవలెను.

3. జమాబందిలో విధించు అధికపన్నులు, అపరాధములు వ్యవధి వెంట రైతులకు తెల్పి, వారి జవాబులను విని విధించుచుండవలెను.

4. రైతులు తమపట్టాభూములలోని తాటి యీతచెట్లు ఆకులు, మట్టలు, ఫలములు, ఎండిన చెట్లు, మొదలైనవి స్వేచ్ఛగా అనుభవించుటకు నిరోధములను తొలగించి గీతహక్కును ప్రభుత్వముకొరకు వుంచుకొనవచ్చును.

5. అడవితాలూకాలలో క్రూరమృగముల బాధవల్ల వ్యవసాయ పశువుల మనుష్యుల ప్రాణములు కోల్పోవబడుచున్నవి. రాష్ట్రకార్గాగా నిబంధనల మార్పుచేసి క్రూరమృగములను చంపుటకెట్టి నిర్బంధము లేదని శాసించవలెను.

కరోడ్డిరి

అ. మనకు సముద్రములేదు. రేవుస్థానము లేదు. గనుక జనసామాన్యమున కంతకును కొన్ని పశువులకును ఆహారముఖ్యభాగమనదగు పుష్పబయటనుండి రావలసియుండును. అట్టి పుష్పపైన కరోడ్డిరి చెల్లించవలసి యుండును. యీ కారణమున మనదేశములో వెలుపల బర్మాకన్న ప్రియముగా తీసుకొనవలసి యుండును. గాన బీదసాదల కనువగునటుల ఉప్పుపైన కరోడ్డిరీ పన్నును తీసివేసి ప్రజలకృతజ్ఞతకు పాత్రులు కావలెనని కోరుచున్నాను.

ఇ. సరిహద్దుగ్రామములలో ఉభయదొరతనములకు సమష్టిపారులు మష్టి ఫ్లాదారులు పెక్కురున్నారు. ఒక ప్రభుత్వమునుండి మరియొక ప్రభుత్వమునకు ప్రభుత్వములు తీసికొనిపోయెడి వ్యవసాయ పశువులు పట్ట ధాన్యములు, విత్తనము వ్యవసాయ పనిముట్లు పశుగ్రాసములపైన కరోడ్డిరిపన్ను తొలగించిన రైతులకు కొంత సౌకర్యములు నని మనవిచేయవలెను.

రాజ్యాంగ సంస్కరణములు

రాజ్యాంగసంస్కరణములకు సంబంధించిన పూర్వాపరములను చర్చించి అధ్యక్షులు ఇట్లు చెప్పిరి.

సాధారణముగా ప్రక్కనున్న బ్రిటిషు రాష్ట్రములలో పరంపరగా ప్రసాదించబడిన హక్కులకొరకిదరి పెదదుయందున్నవి. గనుక ప్రస్తుతసంస్కరణములు ఆచరణయోగ్యములుకావని వారు తలచుచున్నారు. కావున సంస్కరణలు ఉన్నస్థితిలోనే ఆచరణగానికి దింపుటకన్న ఆధికార అనధికార సభ్యులగల సంఘముద్వారా ప్రజాప్రతినిధులు లభిప్రాయము ధారాళముగా తెల్పుట కవకాశమిచ్చి ఎట్టివిధాన మవసరమో మరియొకసారి తెలిసికొనుట అవసరమని మనవిచేయుచున్నాను. యీ సంస్కరణల తర్వాతనే దూరదృష్టవశమున ప్రపంచయుద్ధము తటస్థించుటయు, అందు ప్రభుత్వమువారుగూడా పాల్గొనవలసి వచ్చుటయు, తటస్థించినది. గనుక నేటివరకును ఈసంస్కరణలనుగురించి ప్రజ లెట్టి ఆందోళనకును బూనుకొనియుండలేదు. ఇప్పటికిని, యుద్ధానంతరము వరకు ప్రజలు ప్రభుత్వమున కెట్టి తొందర కలుగచేయుటకు సంసిద్ధులుగా లేరు. ఈ యుద్ధకాలమున ప్రజలందరు వికలమనస్కులైయున్నారు. ఇట్టి స్థితిలో సంస్కరణలలోని ఒకభాగమగు మండల కౌన్సిలన్సులను ఈ మాసమున జరుపుటకు ప్రభుత్వమువారు నిర్ణయించి యున్నారు. ఆంధ్రదేశమున, ఓరుగల్లు, నల్లగొండ జిల్లాల సభలు మాసాంతమున జరుగనున్నవి. యీ సభలలోనికి వెళ్ళవలెనా లేదా అనువిషయమును గురించి, ఆంధ్ర, మహారాష్ట్రి, కర్ణాట ప్రాంతీయ స్థాయిసంఘములు విచారించి వెళ్ళవలాభము తీదని, సభ్యులు పాల్గొనరాదని యుతీర్మానించి యున్నారు. అటు పిమ్మట సంబంధములేకుండా ఏకక్షిక సంబంధములేకుండా స్వతంత్రమగు సమాలోచన జరిపియున్నారు. వారుకూడా ఇదే నిర్ణయమునకు వచ్చినారని మీతో మనవిచేయుచున్నాను. భారతభావి రాజ్యాంగమార్పులనుగురించి సర్ స్టాఫర్డ్ క్రిప్సుతో సంప్రదింపులు జరిగినవి. ప్రజానాయకులు తమ భావములను వెల్లడించియున్నారు. యుద్ధానంతరము ప్రజలును, ప్రభుత్వమును ఏదేని ఒక విధానమునకు రానున్నారని ఊహించకతప్పదు. ఇట్టిపరిస్థితులలో మన మన యుద్ధాంతమువరకు శాంతముగా నుండుటయే మంచిది. రాజ్యసంప్రదాయానుసారము ప్రజలు బిడ్డలవలెను, ప్రభువు తండ్రివలెను, పరస్పరప్రేమ విశ్వాసములతో నుండవలెను. మన కోర్కెలను సాదరచిత్తములతో విని తీర్చగల బాధ్యత ప్రభుత్వమునందే వుండగలదు.

ఈస్టర్నగ్రూపు సప్లయి కౌన్సిలు

అధ్యక్షుడు, మిలిటరీ సభ్యుని లండను ప్రయాణము

న్యూఢిల్లీ, మే 25: — ఈస్టర్నగ్రూపు సప్లయి కౌన్సిలు అధ్యక్షుడు సర్ ఆర్చిబాల్డ్ కారర్డు, మిలిటరీ సభ్యుడు మేజరు జెనరలు డబ్లియు సి హాల్లెను త్వరలో లండను పోయి అచట ప్రభుత్వముతో స్వయముగా సంప్రతించి సంబంధమును గలుగజేసుకొనెదరు. కొలంబో వారము లు మాత్రము ఇండియా విడిచి యుందురు.

ఈసమయములో కౌన్సిలులో భారతీయ సభ్యుడు యం. యస్. ఏ. హైదరీగారు అధ్యక్షులుగను, బ్రిటను ప్రతినిధిగా ఆర్. మెస్లీ గారును, మిలిటరీ సభ్యుడుగా కర్నలు ఇ. హెచ్. క్లేటనుగారును పని చేసెదరు.

మద్రాసు కార్మిక సంఘము

మద్రాసు, మే 25: — రేపు మంగళవారం సాయంత్రం 5 గం॥ పెన్షన్ లైను మైదాన జి. రాఘవులు జలునాయుడుగారి అధ్యక్షతన సభ జరుగును.

మోటారు ప్రయాణం

రోడ్ల అభివృద్ధి యితరసౌకర్యాల అవసరం

అ. భా. మోటారు యూనియను కాంగ్రెసులో ప్రసంగాలు తీర్మానాలు

పూనా, మే 24: — నిన్న సాయంత్రం యిచట గోఖ్లేహాలులో అ. భా. మోటారు యూనియను కాంగ్రెసు నాల్గవ వార్షిక సమావేశము షేకు హుసుముద్దీన్(అమృతసర్) గారి అధ్యక్షతను జరిగినది. శ్రీ కే. యస్. నారిమనుగారు సభను ప్రారంభిస్తూ రాజకీయాలలో యెన్ని భేదాలున్నా మోటారు ప్రయాణానికి సంబంధించినవారంతా యేకంగా ఉండవలె నని ఉద్బోధించిరి. ఇప్పుడు ముఖ్యంగా యుద్ధసమయంలో మోటారు ప్రయాణానికి యెక్కువ సౌకర్యాలు చేయవలసిఉన్నది. మోటారు యజమానులు పని వారు యీ సమయంలో దేశరక్షణకు ముందుకువచ్చి తోడ్పడటం ప్రశంసనీయం. మోటారు ప్రయాణానికి సంబంధించిన శాసనాలు చేసేటప్పుడు అ. భా. మోటారీ ట్రాన్స్పోర్టు కాంగ్రెసు వారితో సంప్రదిస్తే బాగుంటుంది. మోటారు వ్యాపారం చేసేవారంతా ఐకమత్యంతో ఉండవలెను. రాష్ట్రాలలోను ముఖ్యమైన కేంద్రాలలోను సంఘముల నేర్పాటు చేయుటకు అధ్యక్షులు పర్యటనము జేయవలె నని నరిమనుగారు కోరిరి. మహారాష్ట్రి కాంగ్రెసు సంఘ అధ్యక్షులు యస్. వి. గాడ్గిలుగారు కాంగ్రెసు ప్రతినిధులకు స్వాగత మొసంగిరి.

అధ్యక్షోపన్యాసం

అంతట అధ్యక్షుడగు షేకు హుసముద్దీను గారు మాట్లాడుచూ రోడ్లపై రాకపోకలకు అగిన యంత్రసాధనములు నభివృద్ధి చేసుకొనుట కిదియే సమయ మని చెప్పిరి. ఏవిధంగా తక్కువఖర్చుతో యేళ్ళోజు కారో జు కూరగాయలు పండ్లు, బట్టలు, దూదిశేళ్లు మార్కెట్లనుంచి దుకాణములకు జేరగలవో యోచించవలెను.

మోటారుయూనియనులు కార్మికసంఘ పద్ధతి నడుస్తున్నను అధికారులు వాటిని తగినంతగా గుర్తించి ప్రోత్సహించుటలేదు. రైలురోడ్డు రవాణాలను సంయోజనం చేసే మార్గాలనుగురించి ఆలోచించటానికి నిర్మించిన కేంద్రసంఘంలోగాని రాష్ట్రీయ సంఘములలోగాని మోటారు రవాణాకు సంబంధించిన ప్రతినిధులు లేకపోవటం చిత్రంగా ఉంది. ఇంగ్లాండుయుద్ధం మొదటి సంవత్సరంలోనే రైల్వేల ప్రత్యేకహక్కులవాటి రోడ్లపై రవాణాకు ప్రత్యేకతి దొసంగెను. ఇపుడు రోడ్లపై రవాణా యెక్కువగ సమయమున నిందు పనిజేయువారితో సహకారవిశ్వాసము లభివృద్ధి కావలెను. అధికారబలము, ధనవంతుల ప్రోత్సాహము మున్నగునవి పోవలెను.

పెట్రోలు రేషనింగు చేసినందువలన పెట్రోలుకు ప్రత్యామ్నాయంగా పనికివచ్చే యింధన ద్రవ్యాలు అమ్మకానికి సిద్ధంగా ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేసినట్లు కేంద్ర ప్రభుత్వం చేయవలెను. అంతేగాకుండా మోటారులకు కావలసిన భాగాలుగూడా సిద్ధంగా ఉండేటట్లు చూడవలెను.

షేకు హుసముద్దీనుగారు ముగించుచు సంఘీభావంలోనే బలమున్నదని ప్రతినిధులను హెచ్చరించిరి.

తీర్మానములు

పూనా, మే 25: — అ. భా. మోటారు యూనియను కాంగ్రెసుసమావేశము 23వ తేదీ నిచట సమావేశమై నిన్నసాయంత్రముతో ముగిసినది. ఇందు చాలతీర్మానములు చేయబడెను. ఇండియా ప్రభుత్వమువారు మోటారుయజమానులనుండి స్వయముగా సివిలు కట్టడం పనులకుగాను మోటారుబండ్లను అద్దెకు దీసుకొనుపద్ధతిలోని అంతర్యమును మంచిగ ప్రశంసించుచు తీర్మానించిరి. కాని యిందులకై జేసుకొను ఒడంబడికయందు కొన్నివాక్యములను మార్చవలెనని కోరుచు యీసంఘకార్యనిర్వాహక వర్గమువారు రాయబారములు పంపి మరతులను దేల్చుకొనవలెననికోరిరి.

మోటారు వెహికిల్సుచట్టము సవరణగావలెననియు, పెట్రోలుగాకుండా యితర యింధన సాధనములను ప్రోత్సహించవలెననియు, టాక్సీకార్లలో యీ యుద్ధసమయంలో ఒక మనిషిని యెక్కువగా దీసుకొనిపోవుట కనుమతి నీయవలెననియు కోరుచు తీర్మానించిరి.

మోటారు స్పిరిటుకేవనింగు ఆర్డరును సవరణ జేయవలెనని కోరిరి. ఆ ఆర్డరువల్ల కష్టపడువారు కేంద్రప్రభుత్వాధికారుల పద్దకు పోయి పరిహారము పొందునట్లుండవలె నని అందు కోరిరి.

మద్రాసు బసుతగాదా

మద్రాసులో బసు యజమానులకును, డ్రైవర్లకును (పనివారికిని) క్రిందటి జులైనుంచియు తగాదా యేర్పడి ప్రతిష్టంభి మేర్పడివచ్చుటచేత యీకాంగ్రెసువిచారించుచు కాంగ్రెసు అధ్యక్షుడు మధ్యవర్తిత్వము సల్పి అనుకూలముగా పరిష్కారము చేయవలెనని కోరుచు తీర్మానించిరి.

కార్యనిర్వాహకుల నియామకం

సభ ముగియుటకు ముందు అధ్యక్షులు వచ్చేసంవత్సరమునకు కార్యనిర్వాహక సభ్యులనేర్పరచు, కార్యోద్యోగులనేర్పరచు ప్రకటించిరి. వీరిసభ నేడు జరుగును. వారు మోటారుబండ్లను సరాసరి యజమానులతో మాట్లాడి బాడుగకు తీసుకొనువిధానము గురించి భారతప్రభుత్వోద్యోగులతో చర్చించుటకు గాను కొందరుసభ్యులను నియమించెదను. వచ్చేసంవత్సర కార్యక్రమం నిర్ణయింతురు.

బర్మాకాందిశీకులకు, సేనలకు సరఫరాలు

విమానములు ఆహారపదార్థములను అడవిలో చేర్చుట

కలకత్తా, మే 24: — గత రెండు మూడు వారాలలో బ్రిటిషు విమానములు బర్మానుండి ఇండియాకు వచ్చుచుండిన సివిలియనుకాందిశీకులకుఆహారము, వైద్యవస్తువులు, ఇతర సరఫరాలను చేర్చుటయందు నిమగ్నమై యుండెనని ఇప్పుడు బయటపెట్టబడెను. పైనికులకు కూడా ఆ విమానములు సరఫరాలనుచేర్చినవి.

నాగాపర్వతములలో స్థితిగతులు కష్టంగా ఉండును. ఆ కొండలమీదుగా ఎగురుచూ బరువుబాంబర్లు, సైనిక రవాణావిమానముల పైలట్లు సిబ్బంది ఈ కార్యము నకు పూనుకొని, ప్రశస్తమైన సేవ చేసిరి. తీవ్రమైన తుపానులు, దట్టమైన మబ్బులవల్ల అక్కడికి విమానములు వెళ్లుట కష్టంగా, ప్రమాదకరంగా నుండెను కాని బ్రిటిషు వైమానికులు ఆకస్మాలలో సైతం, అందువల్ల వందలాదిసివిలియనులు లాభపడిరి.

సివిలియను కాందిశీకులకు సహాయము చేయవలసిన దని బ్రిటిషు విమానదళానికి విజ్ఞప్తిచేసిన తక్షణమే పెద్ద యెత్తున సన్నాహములు జరుపబడినవి. ఇండియాలోనున్న బ్రిటిషు విమానములలో పెద్దవి ఆ పనికి వినియోగించబడెను.

ఈ ఆహారపదార్థములను పడవేయుటకు యెంచుకొనినప్రదేశాన్ని గుర్తుపెట్టడం సులభము కాకుండెను. ఒకసారి దట్టమైన అడవిమధ్య చిన్న బయలు అందుకు యెంచబడెను. కాందిశీకులు అక్కడ మంటవేసి, యితర విధాల గుర్తుంపెట్టిరి. అయినను, మబ్బులవల్ల దానిని గుర్తించడం చాలా కష్టమైయుండెను. ఆఖరుకు వైమానికులు ఆ స్థలమును కనుగొని, ప్రమాదములేకుండ ఆహారం మూటను అక్కడ పడవేసిరి.

డబ్బామాంసము, డబ్బాపాలు, ఇతర విధములైన ఆహారపదార్థములను ముఖ్యంగా విమానములు తీసుకొని వెళ్లెవి. అంతేకాక సబ్బు, రేజరుబ్లేడ్లు, సిగరెట్లుకూడ ఉండేవి. కాందిశీకులకు కాలిజోళ్లుగూడ సరఫరా చేయబడినవి.

ఈ కార్యములను రాయలువిమానములు కొంతకాలముగా జరుపుచున్నను అసంఖ్యాత రహస్యముగా నుంచుటకు కారణములు స్పష్టమే. అవి సరఫరాచేసిన ఆహారపదార్థములవల్ల వందలాది ప్రజలప్రాణములు దక్కియుండవచ్చును.

ఇంతేకుండుకూడ బ్రిటిషు విమానములు ఆహారమును, సరఫరాలను సైనికులకు చేర్చియున్నవి. మొదటి గొప్పదృష్టాంతము మెసపొటేమియాలో కట్ ఎల్ అమారాలో గతి మహాసంగ్రామమున జరిగినది. అప్పుడు అక్కడ ముట్టడింపబడియుండిన జనరల్ టౌంసెండు సేనలకు ఆహారము, మందుగుండుసామగ్రి పడవేయుటకు యత్నం జరిగెను. అందులో కొంత త్రిగిసవడిపడినవి. కాని తిండి తరిగిపోవుచుండిన సైనికులకు అనేక పెట్టెలు దొరికినవి. బ్రిటిషు సోమాలిలాండులోను, ఇండియా వాయవ్య సరిహద్దుజిల్లాలలోను చిన్న దుర్గరక్షకదళములకు జయప్రదంగా సరఫరాలు చేర్చబడినవి. 1940 లో దక్షిణ ఇంగ్లాండునుండి విమానములు నీళ్లు ఆహారము మందుగుండు సామగ్రి తీసుకొని వెళ్లి, కెలేకోటలోని సేనలకు చేర్చినవి. ఆ సేనలు జర్మనువారిని ఆపియుండుటకు పోరాడుచుండినవి. అప్పుడు డంకర్కు తీరములనుండి ఖాళీచేయబడుచుండిన బ్రిటిషు సేనలకు ఆహారాటము చాలా సహాయంగా నుండెను.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 25:—12-30 గం॥

పవరను 1-కి (టోకుధర)		36-12 0
పవరను 1-కి (చిల్లరధర)		36 14 0
మింటుబార్ గోల్డు తు॥ 1-కి (రెడి)		49 0-0
గోల్డుమోసా తులము 1-కి		47-10 0
సీమ వెండి తులము 100-కి (రెడి)		80.8 0
వండి ,, (డాయి)		77-12-0
వెండి తులం	1-కి	0-13-6

మదరాసు రేడియో

(26-5-1942)

మదరాసు స్టేషను

మదరాసు 1. (211 మీటర్లు.) 1 వ ప్రసారం. ఉదయం: 7-0 గం. ‡ 7-10గం. శ్రీ టి. ఆర్. వైదీశ్వరన్ (గాత్రం) 7-20 గం. తమిళమున వార్తలు. 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. వర్తమాన విషయాల ప్రసంగం, లేదా సంగీతం. 7-50 గం. ‡ 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం. ‡ 8.30 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ టి. ఆర్. వైదీశ్వరన్ (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. స్త్రీలకై ప్రసారం (తమిళం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-10 గం. శ్రీ టి. యస్. మహాదేవన్ (గాత్రం) 2-40 గం. ‡ 3-0 గం. ముగింపు.

3 వ ప్రసారం. సాయంకాలం: 4-0 గం. శ్రీ టి. యస్. మహాదేవన్ (గాత్రం) 4-30 గం. ‡ 5-0 గం. శ్రీ సి. వెంకటేశ్వర శర్మ (గాత్రం) 5-45 గం. జంత్రసమ్మేళనం 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-10 గం. బదులుదాడి. 6-15 గం. ‡ 6-20 గం. వాణిజ్యవార్తలు. 6-25 గం. తెలుగులో వార్తలు. 6-35 గం. తమిళమున వార్తలు. 6-45 గం. శ్రీ టి. సుప్పరావు (క్లారియనెట్) 7-30 గం. తెలుగుప్రసంగం. 7-45 గం. శ్రీమతి కే. టి. సుందరాంబాళ్ (గాత్రం) 8-0 గం. అక్షరాజ్యాల ప్రచారం గూర్చి ప్రసంగం. 9-15 గం. స్థానిక వార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. బి. బి. సి. ప్రసారశ్రవణం. 9-50 గం. యుద్ధవార్తల విమర్శ (బి. బి. సి. ప్రసారం). 10-0 గం. ‡ 10-30 గం. ముగింపు.

(41-27 మీటర్లు) 1 వ ప్రసారం ఉదయం: 7-0 గం. నుండి 8-30 గం. వరకు 211 మీటర్లలో వలె.

2 వ ప్రసారం. మధ్యాహ్నం. 1-0 గం. నుండి 3-0 గం. వరకు 211 మీటర్లలోవలె.

3 వ ప్రసారం. సాయం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. మళయాళంలో వార్తలు. 5-52 గం. కన్నడమున వార్తలు. 6-0 గం. నుండి 6-35 గం. వరకు 211 మీటర్లలోవలె 6-35 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) ఆధ్యాత్మరామాయణ కీర్తన, విమానదాడి సమయమున జంతువుల రక్షణ గూర్చి ప్రసంగం, వర్తమాన విషయాలు, మార్కెటుధరలు. 7-0 గం. నుండి 7-15 గం. వరకు 211 మీటర్లలోవలె. 7-15 విశ్రాంతి. 7-30 గం. నుండి 211 మీటర్లలో వలె. 8-20 గం. తెలుగులో వార్తలు. 8-25 గం. తమిళమున వార్తలు. 8-30 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. శ్రీ సి. వెంకటేశ్వరశర్మ (గాత్రం) 10-0 గం. ‡ 10-30 ముగింపు.

‡ గ్రామఫోను రికార్డులు.

మదరాసు ధరలు

స్వదేశీ మిల్లునూలు

మద్రాసు, మే 25. —

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు.	అ.	పై.
54/2 నిప్పాన్ చలవరకం	15-4-0		
60/2 కనుగ చలవరకం	16-0-0		
44/2 నిప్పాన్ చలవరకం	—		
జపాను రయాన్ నూలు (సింగిల్) (10 పౌనుల కట్ట)	150 (5)		
ఫూజి 29-8-0 (150 నెం. 1)	జోతి 29-8-0		
జపాను రెయాన్ నూలు (డెబుల్స్)			
2/120 నెమతి 50/-			
మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	8-9-0		
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	6-5-0		
50 నెం (5పౌనులు) బూడిదరంగు	9-3-0		
60 నెం (5 పౌనులు)	11-0-0		

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	8-8-0	
40 నెం రంగవిలాస్ (10 పౌ)	12-8-0	
40 నెం కామధేను (10 పౌ)	12-8-0	
60 నెం పయనీరు (5 పౌ)	9-6-0	
80 నెం. పయనీరు (5 పౌనులు)	11-6-0	
,, కోతారి ,, (1 వ రకం)		
,, ఇతరరకాలు ,,	నుండి	
,, ఇతర రకాలు ,,	11-0-0	
100 నెం పయనీరు ,,	14-0-0	
,, ఇతరరకాలు ,,	13-0-0	
28 నెం (10 పౌ)	10-2-0	
30 నెం ,,	10-4-0	
32 నెం ,,	10-8-0	
,, వసంత ,,		

సెక్రటేరియట్ నూత్న గృహప్రవేశం

పచ్చయప్ప భవనంలో ఇవాళ జరిగింది

మద్రాసు, మే 25: — మద్రాసు సెక్రటేరియట్ ఫోర్టునుండి ఫోర్‌పేట్ పచ్చయప్ప కళాశాల భవనాలకు (ఆర్ట్స్ సెక్షను) మార్చబడినది. ఈ క్రొత్త భవనాలలో సెక్రటేరియట్ ఇవాళ్టినుంచీ పనిచేస్తోంది. చీఫ్ సెక్రటరీ, ఇతర డిపార్టుమెంటల్ సెక్రటరీలు, అండర్ సెక్రటరీలు, తదితర ఉద్యోగులు, ప్రెస్ అడ్వైజరు ఇక్కడఉంటారు. వెనుక దెలిపినట్లు గవర్నరు అడ్వైజర్లుమాత్రం ఫోర్టులోనే ఉంటారు. మద్రాసుకు ఉపద్రవం ఉండేపర్యంతం ఈ ఆఫీసులు ఇక్కడే ఉండవచ్చు ననీ, ఇందుమూలాన పచ్చయప్ప కళాశాల వేసంగి సెలవుల అనంతరం తెరవటానికి ఎంతమాత్రం నిరోధం ఉండదనీ, అవసరమైతే విద్యార్థులకు ఇంకా భవనాలు కావలసినన్నే తగు సౌకర్యాలు చూడవలసినదిగ కలెక్టరుకు ఉత్తర్వులు ఇవ్వడమైనదనీ తెలుస్తోంది. కళాశాలయందలి సైన్సు సెక్షను, హాస్టలు మొత్తంమీద కళాశాల ప్రయోజనం క్రిందే ఉపయోగింపబడుతుండి. పచ్చయప్ప క

ఆంధ్రరాష్ట్రము స్వయంపోషకత్వమగునా?

రాష్ట్రనిర్మాణంవల్ల రాయలసీమకు కలుగులాభం

[ఆంధ్రమహాసభవారు నియమించిన ఆంధ్రరాష్ట్ర పరిస్థితుల ఉపసంఘసమావేశం రాజమహేంద్రవరములో ఈనెల 16వ తేదిని జరిగెను. ఉపసంఘసభ్యులగు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు ఆంధ్రరాష్ట్ర స్వయంపోషకత్వమును ఋజువుచేయుటకై తయారుచేసిన చిత్తునివేదికను ఈ ఉపసంఘమువారు పరిశీలించి ఆమోదించిరి.

ఈ నివేదికలోని మొదటిభాగము 22 వ తేదిన రెండవభాగం 23 వ తేదిన ప్రకటింపబడినది. కడపటిభాగం ఈ దినమున ప్రకటింపబడినది.]

3

నీటివనరులు ప్రాజెక్టులు

ప్రభుత్వమువారు మదరాసు రాజధానిలో నీటి వనరుల నిమిత్తము 1936-37 సం॥ రాంతమువరకు 19 కోట్ల రూపాయలు దాదాపు వ్యయపరచిరి. ఇందులో ఫలప్రదమైన నీటి వనర్లకు 15,40,00,000 పెట్టుబడి పెట్టిరి. ఇందువై సాలీనా 1,20,00,000 ఆదాయము వచ్చుచున్నది. పెట్టుబడిపై వడ్డీ 100 కి 7½ కిట్టుచున్నది. ఈ ఫలప్రదమైన పనులపై పెట్టిన పెట్టుబడికి యింతవరకు 80 కోట్ల రూపాయలు ఆదాయము వచ్చినది. ఫలప్రదములుకాని ప్రాజెక్టుపై 4 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిరి. ఇందువై ప్రభుత్వమువారికి సాలీనా 4,21,000 రూపాయలు ఆదాయము వచ్చుచున్నది. అనగా 100 కి 1% వచ్చుచున్నది. అయితే కావేరి మెట్టూరు ప్రాజెక్టుల ఋణము కలియుడనుతోనే యీ ప్రాజెక్టుమూలమున ప్రభుత్వమువారికి 1% కంటె లాభము రాకుండుటచే నికరలాభము 7% నుంచి 8% కు తగ్గిపోయినది.

ఆంధ్రజిల్లాల లాభం తమిళజిల్లాల నష్టాన్ని భర్తీచేయుచున్నది

ఆంధ్రజిల్లాలు, తమిళజిల్లాలు కలిసియుండుటచే ఆంధ్రప్రాజెక్టులపై వచ్చెడి ఆదాయము దక్షిణజిల్లాల ప్రాజెక్టులపై వచ్చెడి నష్టములకు సరిపడుచున్నది నష్టముతో పనిచేయు ప్రాజెక్టులలో సాలీనా 8,64,000 నష్టము తిరుగుచున్నది. ఇందులో 5,50,000 ప్రత్యేకముగా రాయలసీమలో కర్నూలు, కడప పట్టణమున కలుగుచున్నది. ఈనష్టము భర్తీ ఉత్తర సర్కారులలోని గోదావరి, కృష్ణకాల్వల వల్ల తీరుచున్నది.

ప్రాజెక్టుల ఆదాయ వివరములు

ప్రభుత్వమువారు మదరాసు రాజధానిలో 26 ప్రాజెక్టులలో వ్యవసాయాభివృద్ధికి పనిచేసిరి. ఇందులో 17 ప్రాజెక్టులు దక్షిణజిల్లాలలోను 9 ప్రాజెక్టులు ఆంధ్రజిల్లాలలోను నిర్మాణముచేసిరి. దక్షిణజిల్లాలలోని ప్రాజెక్టులకొరకు 18½ కోట్ల రూపాయలు వ్యయపరచిరి. ఆంధ్రజిల్లాలలో 5½ కోట్లు వ్యయపరచిరి. దక్షిణజిల్లాల ప్రాజెక్టులమూలమున ప్రభుత్వమువారికి 16 లక్షల రూపాయలు మాత్రమే ఆదాయము వచ్చుచున్నది. ఆంధ్రజిల్లాల పెట్టుబడిపై 68 లక్షల రూపాయలు ఆదాయము వచ్చుచున్నది. ఆంధ్రజిల్లాల ప్రాజెక్టులమూలమున ఇంతవరకు ప్రభుత్వమువారికి 25 కోట్ల రూపాయలు లాభము వచ్చినది. తమిళజిల్లాలలో పెట్టుబడిపెట్టిన ధనముపై 8 కోట్ల రూపాయలు మాత్రమే నికరలాభము తేలినది. పై అంకెలవలన ఆంధ్రదేశములో ఖర్చుపరచిన ధనముకంటె 4½ రెట్లు ఆదాయము యిదివరకే ప్రభుత్వమువారికి వసూలైనది. దక్షిణజిల్లాలలో ఖర్చుపరచిన పెట్టుబడియైనను యింకను చేరలేదు

సింధులో అరాజకము

అంతమొందింపకాంగ్రెసువారు చేయవలసిన పని

కాంగ్రెసు శాసనసభ్యులు రాజీనామా ఇవ్వవలెనని మహాత్ముని సూచన

బొంబాయి, మే 24:—

సింధులో హర్రుల దురాగతములనుగురించి సింధులో అరాజకత్వము అనే శీర్షికకింద మహాత్ముడు వ్రాసిన వ్యాసము నేటి హరిజనపత్రికలో వెలువడింది. దానిలో మహాత్ము డీలాగు వ్రాశాడు.

"సింధు అసెంబ్లీసభ్యులుగా వున్న కాంగ్రెసువారందర్నీ వెంటనే తమ సభ్యత్వములకు రాజీనామాల నియ్యవలెను. ఇప్పుడు మంత్రులుగా వున్న ఖాను బహదరు అల్లాబక్సుగారు మొదలైన మంత్రులందరూ కూడా మంత్రిపదవులకు వెంటనే రాజీనామాల నియ్యవలెను. సింధులో పరశాంతిదళమును యేర్పరచవలెను. ఈ దళమువారు నిర్భయముగా హర్రులు నివసిస్తున్న గ్రామాలలో వారితో కలసిమెలసియే నివసిస్తూవుండవలెను. వారిటువైపైనా యిటువంటి దురాగతాలు చేయకుండా వుండేలాగు వారికి వీరు హితబోధచేస్తూవుండవలెను. ఇదుపూనుకొనేవారు ప్రాణాల నర్పించడానికి సిద్ధపడే యీదళములో చేరవలెను.

హర్రుల నాయకునితో మాట్లాడవలెను

హర్రులనాయకుడైన పీరుపగారోను స్వయంగా యెరిగిన నాయకులు కొందరుకలసి ఆతనిదగ్గిరకువెళ్లి ఆతనితో మాట్లాడవలెను. ఇటువైపైనా యిటువంటి దురాగతములను హర్రులెవరూకూడా చేయకూడదని ఆతడు వారికందరికి వెంటనే తెలియజేయవలెనని యీ నాయకులు ఆతనిని కోరవలెను. అరెస్టుచేయబడినవారి నందరిని వెంటనే వదలివేసేవరకును నాయకులంగీకరించకూడదు. దొరతనంవారు హర్రులకు అన్యాయం చేస్తున్నారని వీరువగారో చెప్పినయెడల దానినిగురించి న్యాయస్థానములలో విచారణ జరగవలెను. దొరతనమువారు అన్నిసంగతులను దాపరికములేకుండా ప్రజలకు తెలియజేస్తూ ఉండవలెను. ఈలాగు జరిగేయెడల మంత్రులున్నూ కాంగ్రెసువారున్నూ రాజీనామాల నియ్యడమెందుకు? అని కొందరడగవచ్చును. దేశంలో శాంతి స్థిరంగా యేర్పడవలెనని మంత్రులున్నూ కాంగ్రెసువారున్నూ మనఃపూర్వకంగా కోరుతున్నారన ప్రజ లందరికి గట్టినమ్మకము కలగడము ముఖ్యావసరము గనక అందునిమిత్తము వీరు రాజీనామాలనియ్యనియెడల శాంతిస్థాపన విషయంలో యేకాగ్రతతో పనిచేయుటకు వీరికవకాశము కలగదు. ఇటువంటి దురాగతాలు జరగకుండా చేయగలశక్తి అసెంబ్లీవారికిన్నీ లేదని లోకానికి వెల్లడికావలెను. వీరందరూ రాజీనామాల నియ్యవలెనని నేను కోరుటకు నిజమైన ముఖ్యకారణమిదే. వీరు రాజీనామాలని స్తే తాము శాంతిని నెలకొల్పుతామ అనే అభిప్రాయంకొంతమందికి వుండవచ్చును. వీరు రాజీనామాల నియ్యడంవల్ల వీరటువంటివారికి అవకాశములను కలుగజేసినవారవుతారు. వీరికి పదవులవ్యామోహం లేదనికూడా లోకానికి వెల్లడి అవుతుంది. వీరిధైర్యమును త్యాగమును ప్రజ లందరూ ప్రశంసిస్తారు. ఇతరులు కూడా వీరివలెనే ధైర్యమును త్యాగమును కనబరుచుటకు వీరు మార్గదర్శకులవుతారు. దీనివల్ల సద్భావము చాలా అధికము కాకమానదు.

నేటు సీతల్దాసుగారి హత్య

సింధు అసెంబ్లీసభ్యుడైన నేటుసీతల్దాసుగారు హర్రులమధ్యనుండి వారిని సన్మార్గమునకు మరల్చుటకు ప్రయత్నంచేశారు. హర్రులు సీతల్దాసుగారిని చంపేసినమాట నిజమే అందువల్ల యితరసభ్యులు భయపడగూడదు. సీతల్దాసుగారివలెనె వీరుకూడా ప్రాణాలకు తెగించి హర్రులమధ్యకు వెళ్లి వారికి శాంతముగా బోధిస్తూవుండవలెను. వీరు చాలా దారుణములైన ఘోరకృత్యాలను చేస్తూవున్నారు.

కొన్ని దురంతాలు

"పంజాబుమెయిలు బండివచ్చేమార్గంలో హర్రులు పట్టాలను తొలగించడంవల్ల ఆ బండి పట్టాలనుంచి తొలగింది. హర్రులు ప్రయాణికుల మీద తుపాకులను కాల్చారు స్త్రీల వలిమీదవున్న నగలను ప్రయాణికుల దగ్గరున్న ధనమును సొత్తులను కూడా హర్రులు తీసుకొని పోయారు. ప్రయాణికులలో కొంతమందిని హర్రులు చంపేశారు. మరి కొంతమంది రైలుప్రమాదంవల్ల చనిపోయారు మంత్రి దల్ సులాం హుస్సేనుగారి కుమారుడు కూడా చనిపోయాడు" అని నాకిప్పుడు తెలిసింది. హర్రులు అన్నిటికీకూడా తెగించారని దీనివల్ల స్పష్టంగా తెలుస్తూవుంది. నాయకులు ధైర్యముతో వీరిమధ్యకు వెళ్లి హితబోధచేస్తేగాని వీరు సరియైన దారికి రారు. దొరతనంవారు కఠినచర్యలను జరపడంవల్ల స్థితిగతులు మరింత విషమిస్తాయేగాని చక్కబడవు, హర్రులవిప్లవము సింధుదేశమంతటా కూడా వ్యాపించవచ్చును గనక అది ఆలాగు జరగకుండా చేయుటకు అన్నిపార్టీలవారుకూడా కలసి గట్టిప్రయత్నము చెయ్యవలెను.

క్రిప్సు చేసియుండవలసినపని

ప్రభుత్వము నేర్పరుచ కాంగ్రెసు లేక ముస్లింలీగును కోరియుండవలెను

ఒకప్రశ్నకు మహాత్ముని జవాబు

అహమదాబాదు, మే 24:—

ఈ వ్యాసము నేటి హరిజన పత్రికలో వెలువడెను. దీనిలో మహాత్ము డీలాగు వ్రాశాడు.

"కాంగ్రెసు నాయకులకు క్రిప్సుగారి సమాధానం కుదరనప్పుడు క్రిప్సుగారు యేమి చేసి యుండవలెను?" అని బొంబాయిలో ఒకరు నన్నడిగారు. నేనప్పుడు వారికి జవాబు చెప్పానుగాని అది పత్రికలలో ప్రకటించబడినట్లు కనపడలేదు. దీనిని దేశీయులందరూ ముఖ్యంగా తెలుసుకోవలెను గనుక దీనిని నేటి హరిజనపత్రికలో ప్రకటించాను.

"మీరు సెంటరులో మంత్రివర్గము నేర్పరచండి" అని క్రిప్సుగారు కాంగ్రెసువారనడగవలెను. వారంగీకరించకపోతే ముస్లిం లీగువారి నడగవలెను. ఈరెండు పార్టీలవారలో యే పార్టీవారైన అంగీకరించి మంత్రివర్గము నేర్పరచినయెడల తరువాత రెండవ పార్టీవారు కూడా వీరికి సహాయంచేయడానికవకాశము లేకపోలేదు. అప్పుడు మంత్రివర్గంలో యేదోవక పార్టీవారిచే యెన్నుకోబడిన ప్రతినిధులే మంత్రులుగా వుంటారుగాని దొరతనంవారిచేత నియమించబడినవారు మంత్రులుగా వుండరు. యుద్ధసమయంలో జాతీయ ప్రభుత్వానికి బ్రిటను దొరతనమువారు యియ్యదలచిన ప్రభుత్వాధికారాలను గురించి క్రిప్సుగారికీ కాంగ్రెసు నాయకులకు సమాధానం కుదరలేదు అందువల్లనే క్రిప్సుగారి రాయబారము విఫలమయింది గాని కాంగ్రెసుకూ ముస్లింలీగుకు సమాధానము కుదరకపోవడమువల్ల విఫలము కాలేదు.

(అ. పై)

హరిజననిధికి వసూళ్లు

(*)

మనస్ఫూర్తిగ ఇవ్వబడుచున్న విరాళాలు

మహాత్ముని కృతజ్ఞత

అహమదాబాదు, మే 24:—

బొంబాయిలో హరిజన నిధికి ధనము లభించుటనుగూర్చి గాంధిమహాత్ముడు వ్రాసిన లేఖ నేడు ప్రకటించబడిన హరిజనపత్రికలో వెలువడింది. దానిలో మహాత్ము డీలాగు వ్రాశాడు.

"నేను సేవాగ్రామమునుంచి యిలస్థులకు వెళ్లినప్పుడు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు కూడా ప్రతిరైలుస్టేషనులోను హరిజననిధికి ధనము నివ్వండని ప్రజల నడుగుతూనే వుంటాను. వెళ్లిన ప్రతివూళ్ళోను నేను సాయంకాలము ప్రాంతఃకాలము ప్రార్థనలను చేస్తూ వుంటాను అ ప్రార్థనలకు చాలామంది వస్తూవుంటారు హరిజననిధికి ధన మివ్వండని వారినికూడా నేనడుగుతూవుంటాను. అప్పుడు ప్రజలు వాకిస్తున్న ధనమునుబట్టి చూసినట్టయితే అస్పృశ్యతా నిర్మూలనము చాలా చురుకుగా జరగుతున్నట్లే నాకు కనబడుతూ వుంది ఎందువల్ల నంటే చాలా మంది మనఃపూర్వకముగా హరిజననిధికి వెనుకటికంటే చాలా హెచ్చుమొత్తములనుకూడా యిస్తూవున్నారు. రైలుస్టేషనులకు ప్రార్థనలకు వచ్చినవారిలో యథాశక్తిగా ధన మియ్యనివా డొక్కడూ కూడా నాకు కనబడలేదు. నా మొహమాటంవల్లనే తమ కిష్టంలేకపోయినా వారిస్తున్నారని అనుకుందామంటే అలా యిచ్చేవారు చాలా కొద్ది మొత్తాలనే యిస్తారు. ఇప్పుడు నాకు ధనమిచ్చేవారందరు నవ్వుమొహాలతో మనఃపూర్వకంగానే యిస్తున్నారు. నేనీ మధ్య బొంబాయిలో కొన్నిరోజులున్నాను ఏడురోజులపాటు ప్రతిరోజూ నా వుదయమూ సాయంకాలమూ బిర్లాహౌసు ఆవరణలో నేను ప్రార్థనలను చేసేవాడను. ఆ ప్రార్థనలకు చాలామందివచ్చేవారు. వారందరూ ధనమిచ్చేవారు. అందువల్ల యీ 7 రోజులలోను 4000 రూపాయలు లభించాయి. లభించిన మొత్తము వకరోజుకంటె మరివకరోజున అధికమవుతూవుందిగాని తగ్గలేదు. మొదటిరోజున రు 205-6-0 లు వచ్చాయి. ఆఖరు రోజున రు 1342-10.9 లు వచ్చాయి.

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

ఇంటర్మీడియేటు పరీక్ష

పార్టు I లో మాత్రం ప్యాసైనవారు

గుంటూరు, మే 24:—

నిన్నటిదినము పత్రికలో పూర్తిగ ప్యాసు అయిన వారి మెంబర్లు ప్రకటింపబడినది.

1 12 23 26 29 34 36 43 44 45 47
48 50 73 83 89 100 104 112 117 118
132 138 139 144 145 146 191 194 201
202 203 204 208 215 219 221 229 231
242 248 256 257 265 266 267 268 269
278 288 296 300 309 313 321 330 332
344 347 359 361 362 364 376 386 394
398 401 404 412 417 422 434 437 442
448 451 460 464 466 473 489 496 523
537 538 543 545 551 552 577 578 580
669 673 674 683 688 689 690 693 703
704 706 707 709 714 717 718 720 727
730 736 742 744 746 756 761 763 770
771 773 777 779 783 796 797 809 810
813 814 817 820 838 840 842 843 844
847 857 862 880 905 906 907 912 923
931 938 940 947 960 975 977
982 983 987 996 993 1000
1006 1012 1015 1026 1038 1039 1041
1042 1043 1045 1056 1057 1059 1064
1064 1066 1070 1071 1072 1073 1083
1084 1085 1086 1088 1090 1092 1096
1097 1098 1100 1103 1111 1115 1234
1227 1229 1239 1255 1263 1280 1301
1308 1316 1320 1331 1338 1334 1335
1343 1346 1351 1363 1373 1375 1376
1380 1401 1406 1409 1417 1422 1426
1432 1440 1487 1494 1497 1503 1505
1512 1520 1522 1526 1553 1556 1570
1571 1574 1576 1583 1587 1588 1594
1595 1603 1607 1609 1617 1618 1622
1628 1636 1641 1644 1651 1652 1661
1662 1724 1729 1732 1751 1763 1766
1768 1772 1773 1775 1776 1777 1782 1788
1786 1795 1798 1830 1832 1837 183
1844 1848 1856 1860 1867 1874 1879
1882 1895 1947 1948 1957 1991 2000
2002 2003 2019 2028 2029 2030 2034
2037 2038 2046 2049 2052 2058 2060
2061 2071 2076 2077 2078 2079 2083
2097 2091 2110 2114 2124 2126 2128
2156 2192 2202 2252 2271 2281 2288
2289 2291 2297 2298 2299 2300 2301
2312 2315 2322 2325 2326.

పార్టు II లో ప్యాసైనవారు మాత్రం

1 8 12 17 18 19 21 23 26 27 29
30 32 34 35 36 38 40 43 44 45 46 48
55 67 68 69 72 73 74 75 81 82 83 84
85 86 87 88 89 95 96 100 102 103
04 105 106 108 109 112 117 122 123
124 125 129 130 142 153 183 186 189
191 194 195 196 199 200 201 202 208
204 206 207 208 210 211 213 214 215
216 218 219 220 221 222 228 229 230
231 233 235 236 237 238 242 243 245
248 251 253 254 255 256 257
258 262 263 265 266 267
268 269 270 272 276 278 279 280 28
285 288 291 293 294 295 297 300 302
303 304 306 307 309 310 312 313 314
315 321 322 323 324 326 328 329 330
332 334 335 336 337 338 339 340 344
347 350 351 352 353 354 355 356 358
359 361 362 364 365 366 367 370 371
372 373 376 377 379 380 381 383 385
386 388 389 390 391 393 394 395 397
399 400 401 402 403 404 409 410 415
416 417 418 419 421 422 423 425 427
432 433 434 435 436 437 439 442 443
444 445 446 447 448 449 451 452 453
458 461 462 463 467 468 469 470 471
472 473 474 476 477 478 479 480 482
487 489 490 492 496 501 502 503 504
505 506 507 508 511 512 513 514 515
517 518 519 520 521 555 557 559 561
562 563 564 565 566 567 568
569 570 571 572 582 583
584 669 673 675 678 682 683 684 687
688 689 693 695 700 701 702 703 704
705 707 708 709 710 712 713 714 717
718 720 724 727 730 732 734 735 736
740 742 744 745 746 654 755 756 761
763 771 773 775 777 779 783 784 785
786 788 791 795 799 800 803 806 808
809 810 811 813 816 817 820 823 828
830 832 833 834 836 838 840 841 842
843 844 846 847 848 850 851 857 862
866 867 879 880 881 882 887 891 893
896 899 906 908 910 911 913 816 918
921 922 925 929 930 931 935 938 939
940 947 949 951 952 960 965 970 971
972 974 975 977 979 981 982 983 984
987 988 989 991 992 995 996 997 998
999 1000 1002 1009 1012 1015 1016
1023 1026 1030 1031 1032 1033
1035 1041 1042 1043 1044 1045
1075 1077 1078 1079 1221 1224
1225 1226 1227 1229 1232 1234 1239
1242 1255 1259 1262 1263 1268 1274
1275 1276 1278 1280 1284 1287 1295
1300 1302 1305 1312 1313 1316 1329
1332 1333 1336 1343 1345 1347 1348
1352 1354 1355 1367 1368 1369 1373
1375 1376 1377 1378 1379 1380 1382
1389 1390 1393 1396 1401 1406 1407
1408 1409 1414 1418 1423 1425 1426
1428 1434 1436 1438 1443 1445 1446
1483 1485 1486 1491 1493 1494 1497
1500 1501 1505 1506 1510 1511 1512
1513 1514 1517 1518 1520 1521 1522
1523 1524 1528 1535 1537 1539 1546
1547 1553 1556 1562 1563 1565 1566
1568 1569 1570 1571 1574 1576 1577
1580 1591 1598 1599 1600 1607 1609
1612 1613 1614 1617 1618
1622 1625 1628 1632 1684 163
1637 1639 1641 1644 1648 1657 1666
1667 1663 1669 1712 1716 1717 1714
1721 1722 1724 1725 1728 1736 1739
1743 1745 1748 1749 1750 1763 1766
1768 1773 1775 1776 1777 1778 1783
1791 1792 1793 1795 1798 1799 1801
1808 1809 1810 1814 1819 1820 1823
1825 1828 1829 1832 1833 1837 1839
1841 1843 1844 1849 1853 1854 1855
1856 1860 1862 1864 1866 1867 1868
1872 1873 1876 1879 1881 1891 1903
1904 1947 1948 1957 1960 1961 1968
1965 1966 1967 1968 1969 1974 1976
1979 1980 1982 1984 1985 1986 198
1990 1991 1996 1997 1998 2000 2001
2002 2003 2005 2010 2013 2017 2018
2019 2024 2026 2028 2029 2030 203
2032 2033 2034 2037 2038 2039 2040
2041 2042 2044 2045 2046 2047 2048
2049 2050 2051 2052 2054 2056 2057
2 58 2060 2061 2064 2065 2066 2067
2068 2069 2070 2071 2073 2074 2076
2077 2078 2081 2082 2083 2087 209
2095 2099 2105 2106 2116 2117 2118
2119 2120 2121 2130 2131 2132 2133
2134 2155 2156 2162 2171 2178 2181
2185 2187 2188 2191 2192 2193 2198
2200 2201 2202 2203 2204 2207 2208
2209 2211 2213 2216 2217 2219 2220
2221 2223 2228 2229 2230 2231 2233
2235 2240 2243 2244 2245 2246 2247
2249 2251 2252 2258 2255 2256 2258
2261 2262 2263 2265 2266 2271 2273
2279 2282 2288 2289 2290 2291 2292
2295 2296 2297 2298 2327 and 2329.

పార్టు III లో మాత్రం ప్యాసైనవారు

8 17 21 35 46 47 50 53 55 57 61
63 69 95 96 109 118 126 138 139 15
159 160 161 162 163 171 174 175 176
177 178 180 182 186 199 211 238 255
272 305 310 339 340 350 351 354
356 371 379 383 384 403 411 416 419
421 423 424 443 453 456 463 478 479
537 538 543 549 555 562 566 569 571
587 588 593 601 602 606 607 611 619
620 623 625 629 630 632 634 638 639
640 641 645 646 647 648 652 653 656
658 659 662 663 666 675 677 685 687
690 695 700 735 759 775 834 850 866
887 888 905 912 913 916 926 949 951
952 965 970 972 979 981 985 992
1006 1009 1031 1032 1035 1056 1057
1066 1070 1072 1073 1076 1127 1132
1133 1134 1137 1138 1140 1141 1142
1148 1153 1154 1157 1159 1162 1164
1167 1168 1170 1171 1172 1173
1176 1180 1182 1183 1191 1192 1194
1195 1197 1198 1201 1204 1205 1206
1207 1212 1213 1226 1234 1249 1256
1259 1262 1274 1295 1296 1299 1303
1313 1322 1323 1331 1336 1356 1363
1369 1381 1408 1411 1417 14 8 1422
1430 1431 1432 1436 1438 1449 1451
1452 1453 1455 1456 1461-A 1462
1463 1465 1466 1467 1469 1471 1473
1474 1475 1476 1478 1491 1502 1518
1527 1539 1547 1565 1566 1577 1583
1587 1588 1595 1625 1632 1652 1670
1673 1676 1678 1679 1686 1687 1690
1692 1693 1395 1696 1697 1698 1699 700
1706 1712 1716 1719 1725 1727 1729
1732 1734 1735 1736 1739 1741 1750
1752 1753 1761 1782 1786 1790 1792
1801 1808 1819 1820 1825 1846 1848
1849 1355 8 59 187 1890 1891 1905 1911
1913 1920 1926 1927 1928 1934 1937
1938 1939 1940 1943 1944 1963 1965
1980 2018 2039 2042 2045 2048 2095
2105 2110 2120 2140 2143 2144 214
2152 2154 2171 2175 2181 2187 2191
2200 2204 2209 2211 2213 2219 2225
2244 2249 2261 2281 2285 2290 2303
2310 2331 2333 2334 2336 2339 2340
2341.

499 852 1536 1800 నెంబర్లుగల అభ్యర్థులు పరీక్షలో నుత్తీర్ణులైనవారికొరకు త్వరలో ప్రకటింపబడును.

500 1175 1715 నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షాఫలితములు ప్రకటన అవబడినది.

'శీలమునకు ఎక్కువ ప్రాముఖ్య మొసంగుడు'

విద్యార్థులకు డా॥ రాజేంద్ర ప్రసాదు హితవు

గాంధిమహాత్ముని ఆదర్శముగ గైకొనుట

పాట్నా, మే 24:—

విద్యార్థులసభలో నుపన్యసించుచు డా॥ రాజేంద్రప్రసాదుగారిట్లు చెప్పిరి:

ప్రస్తుత విద్యావిధానము లోపభూయిష్టముగా నున్నది. విద్యార్థుల నైతికశారీరకాభివృద్ధి కది తోడ్పడుటలేదు. కావున ఈలోపమును మీరే తొలగించుకొనవలసియున్నది. ఈకాలపు విద్యార్థులకు శారీరక, నైతికబలము కొరవడియున్నది. జీవితము లోకమగు కష్టముల నెదుర్కొనుటకు విద్యార్థులు తగినవారుగాలేరు. గాంధిమహాత్ముని జీవితమును మీరు పఠించి ఆయనను ఆదర్శముగా నుంచుకొని శీలమునకు యెక్కువ ప్రాముఖ్య మొసంగుడు.

పండిత జవహర్లాల్ నెహ్రూగారు

మహాత్మునితో సంప్రదింప వార్ధా వెళ్లుచున్నారు

న్యూఢిల్లీ, మే 24:—

పండిత జవహర్లాల్ నెహ్రూగారు నేటి ఉదయము లాహోరునుండి యిచ్చటికి వచ్చియుండిరి. రేపు మధ్యాహ్నము ఆయన గాంధిమహాత్ముని చూచుటకై వార్ధా వెళ్లుచున్నాడు. నెహ్రూగారు నేడు లాహోరుబాదు వెళ్లవలసియుండెను, కాని ఆయన తన కార్యక్రమమును మార్చుకొనెను. వార్ధాలో నొక్కరోజుండి నెహ్రూగారు సం॥ రా॥ కాంగ్రెస్ కమిటీ సభికుగాను లక్నో తిరిగి వెళ్లెదరు. లక్నోనుండి ఆయన మరల వార్ధా కాస్త గాంధిమహాత్మునితో కొన్నాళ్లు గడపును.

విద్యార్థి సమితి కార్యదర్శి అరెస్టు

లక్నో, మే 24:—

లక్నో విద్యార్థిసమితి కార్యదర్శి నిషీత్ గారు డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు ననుసరించి అరెస్టుగావింపబడెను. దీక్షిత్ గారు గావించియుండిన యుపన్యాసమునకాగాను ఈ అరెస్టు జరిగెనని తెలియుచున్నది

శ్రీ రామమనోహర్ లోహియా

బెంగాలు పర్యటనం

అలహాబాద్, మే 23:—

కాంగ్రెసు కార్యదర్శి ఆచార్యకృపాలానిగారు బంగరాష్ట్రంలో కాంగ్రెసు కృషిని పరిశీలించటానికిగాను డా॥ రామమనోహర్ లోహియాను పంపినామని చెప్పినారు.

శ్రీమతి అమరకౌర్ అరెస్టు

లాహోరు, మే 23:—

లాహోరు సుప్రసిద్ధ కాంగ్రెసు నేతలగు శ్రీమతి అమర్ కౌర్ లాహోరులో జరిగిన బహిరంగసభలో మాట్లాడినందులకు భారతరక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయబడెను.

వీర సావర్కరు షష్టిపూర్తి

పూనా, మే 23:—

మే 28 వ తేదీన మహారాష్ట్రమందును, యావద్భారతమందును శ్రీ వీరసావర్కరు షష్టిపూర్తిసభలు జరుగును.

మదరాసు గవర్నరు

మద్రాసు, మే 25:—

మద్రాసు గవర్నరుగారు నేడు సోమవారం బయలుదేరి కొచ్చినపోయి అక్కడనుంచి బయలుదేరి 26 తేదీ సాయంత్రానికి ఊటకమండలం చేరెదరు. ఆచట వున్న రోజులలో కూనూరులోను కోటగిరిలోను సభలలో నుపన్యసించెదరు.

అనంతపురమునకు ప్రభుత్వకార్యాలయాలు

అనంతపురం, మే 23:—

అనంతపురములో ముఖ్యసబ్‌కోర్టు యథారీతిని నిలుచుటకు ప్రభుత్వపుటుత్తర్వులు వచ్చినవి.

హైకోర్టు తెనుగుజిల్లాలకు సంబంధించిన ఆఫీసు అనంతపురములో నుండునట. కాని జడ్జీలు మద్రాసులో రామకృష్ణస్కూలు భవనమందు కచేరీ చేతురట. రికార్డు తప్పక నప్పుడు మద్రాసునకు తీసికొని పోవు యేర్పాట్లు చేతురట.

వైజాగ్ మెడికల్ కాలేజీలో మొదటి రెండు క్లాసులు అనంతపురములోను తక్కిన క్లాసులు గుంటూరులోను ఉంచుటకు ప్రభుత్వమువా రాలోచించుచున్నారట!

(స్వ. వి.)

వైవాహిక సౌఖ్యం సంపూర్ణంగా అనుభవించుటకు
"డాక్టరు మహోంబ్స్ నైట్ పిల్సు" వాడండి

"డా॥ మహోంబ్స్ నైట్ పిల్సు" స్త్రీ పురుషులకు సంభవించు నరముల బలహీనత, నిద్రలేమి, జ్ఞాపకశక్తి క్షీణించుట, లేక బలహీనత, ధాతుపుష్టి తగ్గుట మున్నగువ్యాధులకు అమోఘమైన రసాయనము. నపుంసకత్వము, ఇంద్రియనష్టములను తప్పక కుదుర్చును. ఉల్లాసము, ఉద్రేకము, ఇంద్రియపుష్టిని తక్షణమే కలుగజేసి వైవాహిక సౌఖ్యాన్ని సంపూర్ణముగా అనుభవించుటకు ఉపకరించును. అది నిరపాయకరమైన దనియు, మత్తుపదార్థములు కలియలేదనియు, పూచీ ఇవ్వబడును. ఒక పెట్టె పదిమోతాదులు కలదై సంపూర్ణముగా పుష్కలయౌవనమును ప్రసాదించుటకు చాలినదై యుండును. సమయానుకూలముగా వాడినచో ఒక్క మోతాదే ఆశ్చర్యగుణమును కలుగజేయును. కాబట్టి పెండ్లి అయిన ప్రతిపురుషుడు ఒక పెట్టెను తప్పక దగ్గర ఉంచుకోవాలి. వాడిన కొన్ని నిముషములలోనే దాని గుణమును తెలియజేసి బలమును, స్తంభనశక్తిని అనేకరెట్లు ఎక్కువజేస్తుంది. మనో విచక్షణలేకుండా ప్రతివారు కోరినప్పుడల్లా సంపూర్ణ సంసారిక సౌఖ్యాన్ని పొందుతారు. "డా॥ మహోంబ్స్ నైట్ పిల్సు" ప్రపంచంలో నికరమైన యౌవనశక్తిని కలిగించు అద్భుతమైన వనమూలికారసాయనము. కొద్దికాలంలో నమ్మకముగా గుణమిచ్చేమందు ఇది ఒక్కటే. ఒక పెట్టె వెల రు 5 లు, తపాలాఖర్చు 9 అణాలు. సీక్లు భద్రంగా ఉండడం గమనించండి. అన్నిమందుల షాపులలో దొరుకును. ఏజంటు:

అస్సా అండ్ కంపెనీ, 16, టేలర్సురోడ్డు, కీల్పాక్, మద్రాసు.

తాత ముత్తాతలనాటి ద్రవ్యం

50 యేండ్ల తరువాత లభ్యమైంది

పోస్టాఫీసు సేవింగ్సుబాంకు లెక్క

న్యూఢిల్లీ, మే 25:—

బొంబయి రాష్ట్రంలో నడియాడులో ఒకరు తనతండ్రి, తాత, ముత్తాలనాటినుంచి ఇండియను పోస్టాఫీసు సేవింగ్సు బాంకులెక్కలలో నిలవ ఉన్న డబ్బు రావలసియుండగా దాన్ని చివరకు సంపాదించగల్గెను.

ఆకథ యేమిటంటే ఆ పోస్టాఫీసులో 1886 నుంచి రెండు అక్కౌంటున్నూ, 1887 నుంచి మూడో అక్కౌంటున్నూ అట్లాగే నిలచి ఉన్నవి. ఆడబ్బు తనది, తనకు రావలసిందని అర్థశతాబ్దం పైగా గడిచిం తరువాత ఒకరు పొందగల్గారు.

ఈ మూడు లెక్కలనుంచి యీయనకు 2,262 రూపాయలు, మొదటిరెండుఅక్కౌంటులమీద 55 యేండ్లకు, మూడో లెక్కమీద 15 యేండ్లకు అయినవడ్డీ అంత మొత్తము అయినకు వచ్చిపడ్డది.

ముత్తాత 1907 లో, తాత 1919 లోను తండ్రి 1939 లోను చనిపోయిరట.

ఈ డబ్బు తనకు రావలెనన్నాయన యింట్లో పాతకబిలె వెతుకుతుంటే పాతకాగితాలలో యీ ప్యాసు బుక్కులు దొరికినవట వెంటనే ఆయన వాటిని నడియాడు పోస్టాఫీసుకు పంపెను ఆయన యింతకాలం యెందుకు కనుక్కోలేకపోయెనో తెలుపుతు, యిట్లా వ్రాసుకొనెను. "మాతాత కచ్చిసంస్థానంలో జడ్జి పనిచేస్తూ భుజిలో చనిపోయెను. ఆయన తండ్రి (మాముత్తాత) ఆయన ఉద్యోగంలో ఉండగానే చనిపోయెను మా ముత్తాత చనిపోయినపుడు మాతండ్రి ఇంకోచోట ఉండెను. అందు చేత యీ ప్యాసుబుక్కులు యెక్కడ ఉన్నది ఎవరు కనుక్కోలేకపోయిరి. ఇపుడు పాత కాగితాలలో దొరికినవి."

(ఒ. వి.)

ఆపత్కాలములో ధైర్యమవసరము

బెంగాల్ మంత్రి ఉద్బోధము

పౌరరక్షణప్రయత్నముల వివరణ

కలకత్తా, మే 24:—

బెంగాలులో పౌరరక్షణకై ఒకవారము నుండియు గట్టి ప్రయత్నములు జరుగుచుండెను. ఈప్రచారము నేటితో పూర్తియైనది. ఈ సందర్భమున నేడు పౌరరక్షణశాఖ మంత్రి సంతోష్ కుమారబాసూగారు కిడంపూరులో నుపన్యసించుచు నిట్లు చెప్పెను.

నేడు మిత్రమండలివారందరు తమ దృష్టులను కలకత్తా, బెంగాలుమీద నిగుడ్చుచున్నారు. భారతదేశము యొక్క దృష్టి గూడ బెంగాలు కలకత్తాల మీదనే యున్నది. బెంగాలు ప్రజలందరు తమ పూర్వఘనతకు తగిన ధైర్య సాహసములతోను, తెలివి తేటలతోను ప్రవర్తింపవలసియున్నది. ప్రజలీ విషమసమయమున చూపు ధైర్య సాహసములమీదను మన భవిష్యత్తుగూడ నాధారపడియుండును.

పౌరరక్షణ ప్రచారము

ఈ ప్రచారము మే 21 తేదీన ప్రారంభమయ్యెను ఈ ప్రచారము విశేషముగా బస్తీ వాసులలో జరిగెను. విద్యలోను, సంపత్తులోను వీరు కొరవడియుండుటచేత ఆపత్కాలములో విద్యాధికులు ధనికులనను పౌరులు వీరివిషయమై యెక్కువశ్రద్ధ గైకొననిగి యున్నది ఈ ప్రచారములో ఏ. ఆర్ పీ. ప్రదర్శనములు, నిష్పల్లార్పు ప్రదర్శనములు గూడ జరిగెను. నిజముగా విమానదాడి జరుగుచో నెట్లు వర్తింపవలెనో ప్రజలకు బాగుగా బోధింపబడెను. ప్రభుత్వము వారిదివరకు త్రివ్వించి, అ జాగ్రత్తవల్ల చెడిపోయిన అనేక గొట్టపు బావులను గూడ ఈ వారములో మరమ్మత్తు చేసిరి. కలకత్తావంటి మహానగరములో పౌరరక్షణకు యెక్కువగా వాలంటీరులు కావలెననియు, ఇందుకు ప్రజలు ముందుకు రావలెననియు వివిధపార్టీల నాయకులు ఈ సభలలో కోరిరి. చాలమంది వాలంటీర్లుగా చేరవలెనని నేను యిందులకుగా కోరుచున్నాను. ఆపత్కాలములో, భయమునకెడ నివ్వకుండ, పౌరులు ధైర్యముతోను, నిశ్చలత్వముతోను వ్యవహరింపవలెను.

FREE
STANDARD HEALTH
A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.
GREENFIELDS LIMITED
SRINAGAR KASHMIR

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.